VIS AANDHRA · VIJAYAWADA · Phone No 276

700195

6 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం ▲193

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ శుక్రవారం మార్చి 9, 1956 ★ సంచిక 349

56 డిసెంబరునుండి తుంగభద్ర ప్రాజెక్టునుండి విద్యుచ్ఛక్తి విడుదల

కర్నూలు, మార్చి 8

తుంగభద్ర జలవిద్యుత్కేంద్రంలోని మొదటి యూనిట్ 56 డిసెంబరునుండి పనిచేయడం ప్రారంభిస్తుందని మంత్రి లచ్చన్నగారు నేటి ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో తెలియజేశారు 57 ఏప్రిల్ నాటికి మరో మూడు యూనిట్లు పని ప్రారంభిస్తాయన్నారు

భీమా కంపెనీల ఏజంట్ల వేతనాలు నిలిపివేయలేదు

న్యూఢిల్లీ, మార్చి 8

భీమా కంపెనీల ఏజంట్లకు వచ్చే వేతనాలను, భీమా కంపెనీల నిర్వాహణకు నియమించబడిన అధికారులు నిలిపివేశారన్న మాట నిజంకాదని రెవెన్యూ, పౌరవ్యయ శాఖామంత్రి శ్రీ ఎమ్ సి షా రాజ్యసభలో నేడు తెలియజేశారు

కమ్యూనిస్టు దేశాలతో సన్నిహిత సంబంధాల ఆవశ్యకత

ఇప్పుడెంతో అవసరమని బ్రిటిష్, అమెరికన్ విదేశాంగమంత్రులకు ఫ్రెంచివిదేశాంగమంత్రి పినే హితవు

చైనా రష్యాలతో అత్యధిక సంబంధాలు ఫ్రాన్సు ఇటలీలకు అవసరమనిస్పష్టీకరణ

కరాచీ, మార్చి 8

ఫ్రెంచి ప్రభుత్వ విదేశాంగ విధానంలో ప్రముఖమైన [illegible] వచ్చిందనీ, కమ్యూనిస్టు దేశాలతో మునుపటికన్న సన్నిహిత సంబంధాలను పెట్టుకొనదలచిందనీ ఫ్రెంచి విదేశాంగమంత్రి పినే, బ్రిటిష్, అమెరికన్ విదేశాంగమంత్రులకు వివరించారని ఇక్కడి ఫ్రెంచి అధికారవర్గాలు తెలి[illegible] సోవియట్, చైనా దేశాలతో అత్యధిక సంబంధాలను [illegible]కోవడం ఫ్రాన్సుకే కాకుండా, ఇటలీకి కూడా అవసర[illegible] ఆయన వివరించారట

[illegible] జరుగుతూన్న ఆగ్నే[illegible] కూటమి దేశాల విదేశాంగ [illegible] కౌన్సిల్ సమావేశంలో [illegible]శాంగ మంత్రి పినే, [illegible]శాంగమంత్రి సెల్విన్ [illegible] విదేశాంగమంత్రి [illegible]బోతున్న విషయం [illegible] [illegible] రాయబార [illegible] [illegible] ప్రభు[illegible] విధానాన్ని వివరిం[illegible]

కమ్యూని[illegible]కి ప్రప్రథమ శత్రువు సోషలిజమే అని, తన దృఢవి[illegible]నీ, అందువల్ల కమ్యూని[illegible] అరికట్టాలంటే సోషలిజమే కీలక సాధనమనీ పినే వివరించారట

"ఫ్రాన్సులో యాభైలక్షలమంది కమ్యూనిస్టులున్నారు [illegible] ఫ్రెంచిప్రభుత్వాలేవీకూడా వీరిని కమ్యూనిజంనుండి మరల్చలేకపోయాయి ఈ రెండు విషయాలను ఇప్పటి ఫ్రెంచిప్రభుత్వం గుర్తిస్తోంది ఇటలీకూడా అచ్చంగా ఇదేస్థితిలో ఉంది.

"అందువల్ల ఈ రెండు దేశాలూ తమ విధానాలను మార్చుకోవలసిన అవసరం ఉంది సోవియటు, చైనాదేశాలతో ఈ రెండూ అధిక సంబంధాలను పెట్టుకోవలసి ఉంది ఇనపతెరను తీసేయవలసి ఉంటుంది," అని పినే స్పష్టం చేశారని ఫ్రెంచివర్గాలవారు తెలిపారు

అన్ని దేశాలమధ్య అధికతర పరస్పర సహకారం నెలకొనాలనీ, నిరాయుధీకరణనుగురించి సోవియట్‌తో అంగీకారం కుదుర్చుకోడానికి గట్టిగా కృషిచేయాలనీకూడా ఆయన నొక్కిచెప్పారట

నిరాయుధీకరణ కోరకూ, అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గుదలకూ తిరిగి కృషి సాగాలంటూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ మొన్న బుల్గానిన్‌కి రాసిన జాబుకి పినే స్వాగతం తెలిపారట

తూర్పు, పడమటి ఆసియాదేశాల విషయంలోనూ, ఉత్తరాఫ్రికా విషయంలోనూ ఫ్రెంచిప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా పినే డల్లెస్, సెల్విన్ లాయిడ్‌లకు వివరించారు

తూర్పు దేశాలపట్ల పశ్చిమ దేశాలు తమ దృక్పథాన్ని మార్చుకోవలసి ఉన్నదని పినే ఇటీవల అనేక ముఖ్య ప్రకటనలు చేసిన విషయం పాఠకులకు తెలిసినదే

ఆసియా దేశాలకు ఆర్థిక సహకారం విషయంలో పినే అభిప్రాయం

ఆగ్నేయాసియా కూటమి రాజ్య సమావేశాల్లో పినే రెండుసార్లు ప్రసంగించారు రెండవసారి మాట్లాడుతూ, "ఆసియాలో ఉత్తమోత్తమ సాధనం ఆర్థిక సహాయమే" అని అన్నారు

'అయితే, అదేదో దానంచేస్తున్నట్లో లేక ఆగ్నేయాసియా కూటమి మిగా చేసే ఇవ్వగల బహుమానంగానో ఉపయోగించకూడద"ని ఆయన ఉద్ఘాటించారు

ఇరాన్ రాజు స్వదేశ ప్రయాణం

బొంబాయి, మార్చి 8

ఇరాన్ రాజదంపతులు నేటి ఉదయం ఇక్కడనుంచి స్వదేశానికి పయనమయ్యారు వారు దారిలో కరాచీలో ఆగుతారు

రాజదంపతులు భారతదేశంనుంచి బయలుదేరుతున్న సమయంలో ప్రధాని నెహ్రూకూ బొంబాయి ముఖ్యమంత్రిద్వారా ఒక సందేశం పంపించారు

మీరు మా దేశం రావడం మా[illegible]మనీ ఈ రాకవల్ల ఉభయదేశాల స్నేహ సహకారాలూ ఇతోధికంగా వృద్ధిపొందగలవని ఆశిస్తున్నామనీ ప్రధాని నెహ్రూ తమ సందేశంలో పేర్కొన్నారు

కొత్త ప్రాజెక్టులనుండి 50కోట్ల అభివృద్ధిపన్ను

వసూలవుతుందని ప్రభుత్వంభావిస్తున్నట్లు శాసనసభలో శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 8

అభివృద్ధి పన్నుద్వారా తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టుమీద రూ 5 కోట్ల 65 లక్షలూ, నాగార్జున సాగరం ఆయకట్టుమీద రు 44 కోట్ల 61 లక్షలూ ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావించుతున్నట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేటి శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో తెలియజేశారు

అభివృద్ధి పన్నును రైతులనుండి 20 సాంవత్సరిక వాయిదాలలో వసూలు చేస్తారని చెప్పారు

ఉపప్రశ్నలకు జవాబిస్తూ ప్రాజెక్టు కట్టడంవలన భూమివిలువలో వచ్చే పెరుగుదల, ప్రాతిపదికపై అభివృద్ధి పన్ను లెక్కకడతారని ఉపముఖ్యమంత్రి వివరించారు

నాగార్జున సాగరంక్రింద స్వాధీనం చేసుకున్న భూములు

మాచెర్లనుండి నాగార్జున సాగరం వరకు రైలు మార్గం వెయ్యడానికి, రోడ్డు వెయ్యడానికి 80 ఎకరాల స్థలాన్ని రెవెన్యూఅధికారులు స్వాధీన పరుచుకున్నారని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేటి శాసన సభ ప్రశ్నోత్తర సమయంలో తెలియజేశారు

ఈ భూములకు నష్టపరిహారం క్రింద సుమారు రూ 48 వేలు చెల్లించాల్సి వుంటుందని చెప్పారు

స్వాధీన పరుచుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా వేరే ప్రదేశాలలో భూములు ఇప్పించాలని పేదరైతులు [illegible] దరఖాస్తులు పెట్టుకుంటే వాటియోగ్యతలను ప్రభుత్వం పరిశీలించగలదని ఉపముఖ్యమంత్రి తెలిపారు

మద్యనిషేధ శాఖ

మద్యనిషేధాన్ని అమలుపరచే బాధ్యతను జనవరిలో పోలీసుశాఖకు అప్పగించినప్పటికీ మద్యనిషేధ శాఖలో పనిచేస్తున్నవారి [illegible] పనినుంచి తొలగించలేదని ఉపముఖ్యమంత్రి చెప్పారు

శ్రీ టి జి తిమ్మయ్యశెట్టి (కాం) గారి ఉపప్రశ్నకు సమాధానమిస్తూ మద్యనిషేధ బాధ్యతను పోలీసుశాఖకు అప్పగించినందువల్ల ఖర్చులో యేమీ కలసిరావడం లేదని సంజీవరెడ్డిగారన్నారు

మద్యనిషేధ శాఖలో పనిచేసిన సీనియర్ ఉద్యోగులలో చాలమందికి ఎక్సైజు శాఖలోను, పోలీసుశాఖలోను ఉద్యోగాలనిచ్చారనీ, మిగతావారికి [illegible] విచారణసంఘం నివేదిక అందిన తరువాత ఆ శాఖలో ఉద్యోగాలిస్తారనీ శ్రీ సంజీవరెడ్డి వెల్లడి చేశారు

బొంబాయి నౌకలలో ఆఫీసర్ల సమ్మె

బొంబాయి, మార్చి 7

భారత్ లైన్సుకు చెందిన [illegible] నౌకలలో పనిచేసే వందమంది ఆఫీసర్లు నేడు [illegible] సమ్మె ప్రారంభించారు తమ సర్వీస్ పరిస్థితులను మార్చడానికి కంపెనీ నిరాకరించినందువలన, నేటి సమ్మెకు పూనుకొన్నట్లు భారత నావికుల సంఘం ప్రకటించింది

బొంబాయి రేవులో [illegible] కూడా నేడు [illegible] సమ్మె చేశారు [illegible] పనిసాగిస్తున్నారని [illegible] తత్ఫలితంగానే ఈ సమ్మె ప్రారంభమైనదని రేవు ఉద్యోగుల సంఘం తెలిపింది

లక్షలాది ప్రజలు మరల మరల చూచి ఆనందిస్తున్నారు.

ఎంతయు ఆకర్షణీయము! ఎంతయు రోమాంచకరము! ఎంతయు ఉత్తేజకరము!

విషధరుడు అను నాగుపాము యొక్క అద్భుతనటన నేటి ప్రజల నోటమాట!

ఏ.వి.ఎం వారి

నాగులచవితి

(ప్రత్యేకంగా తెలుగులో తీయబడినది) డైరెక్షన్ చిత్రపునారాయణమూర్తి

ఇప్పుడు 4 వవారం విశాలాంధ్రంతటా 60 కేంద్రాలలో మరియు మద్రాసు సెలెక్ట్‌లో నడుస్తూంది

AVM ప్రొడక్షన్సు

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర పిక్చర్స్, విజయవాడ

1956 మార్చి 9 శుక్రవారం
మన్మథనామ సంవత్సర
మాఘ బహుళ
ద్వాదశి ప॥ 3-38
శ్రవణం రా॥ 10-56

విశాలాంధ్ర
శుక్రవారం 9 3 56

ఆగ్నేయాసియా కూటమి చర్చలు

అమెరికా ఆధ్వర్యాన ఏర్పడిన ఆగ్నేయాసియా యుద్ధ కూటమి, రెండు రోజులుగా కరాచీలో సమావేశాలు జరుపుతున్నది భారత భూభాగమైన చాద్ బేట్ పై పాకిస్తాన్ సేనలు కవ్వింపు దాడిచేసి విఫలమైన కొద్దిరోజులకే ఈ సమావేశం జరుగుతున్నందున, ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యతఉంది

ఈ కూటమి యుద్ధ కూటమి కాదని, "ఆసియా ఆఫ్రికా రాజ్యాలకు తోడ్పడేటందుకే ఈ కూటమిలో అమెరికా పాల్గొంటున్న"దని నమ్మించేందుకు అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఒక సుదీర్ఘ ప్రసంగం చేశారు కాని ఆసియాలోను మధ్యప్రాచ్యంలోను ఈ మధ్య జరుగుతున్న ఘటనలన్నీ డల్లెస్ మాటలు పూర్తిగా అసత్యమని రుజువుచేస్తున్నాయి

ఇండో చైనాలో జరగవలసిన ఎన్నికల కార్యక్రమాన్ని భగ్నం చేస్తున్న దక్షిణ వియ[illegible]ందుకు కాని దీమ్ దియం, [illegible] అధికారమిస్తారు[illegible] [illegible]కంతా తెలుసు తత్ఫలితంగా ఇండో చైనాలో ఏనాడో ఏర్పడవలసిన సుస్థిరశాంతి ఈ నాటికీ ఏర్పడలేదు కలహాలను రెచ్చగొట్టే ఇట్టి వైఖరిని ఒక వైపున అమెరికా అవలంబిస్తూ, మరొక వైపున తమచర్యలన్నీ ఆసియా రాజ్యాలకు తోడ్పడేందుకేనని ప్రకటించినంత మాత్రాన ఎవ్వరూ మోసపోరు

అంత దూరం ఎందుకు? పాకిస్తాన్ను అమెరికా ఆగ్నేయాసియాకూటమిలో సభ్యత్వదేశంగా చేర్చుకుని, పాకిస్తాన్తో సైనికసంధి చేసుకున్నది నాటి నుండి నేటి వరకు, అమెరికన్ ఆయుధాలు పాకిస్తాన్కు దిగుమతి ఔతున్నాయి ఈ ఆసరా చూసుకొని ఏనాడో పరిష్కారం కావలసిన కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ మరింత మొండి వైఖరి నవలంబిస్తూంది అంతే కాదు ఈ మధ్య జరిగిన సరిహద్దు ఘటనలకు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం వుందా అనే సందేహం కూడ కలుగక మానదు

ఇక మధ్య ప్రాచ్యంలో అమెరికా ప్రోత్సాహంతో ఏర్పడిన బాగ్దాద్ సైనిక కూటమి ఎంత ప్రతిఘటనకు దారి తీస్తున్నదో, ఈ మధ్య జరిగిన అనేక ఘటనలే తార్కాణం తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోదలచుకున్న ఈజిప్ట్, సౌదీ అరేబియా, సిరియా, జోర్డాన్లు ఒక్కుమ్మడిగా బాగ్దాద్ కూటమిని ఖండించాయి జోర్డాన్ సేనలపై ఇంతకాలంగా పెత్తనం వహిస్తున్న బ్రిటిష్ సేనాని గ్లబ్ పాషాను జోర్డాన్ ప్రభుత్వం తొలగించి బాగ్దాద్ యుద్ధ కూటమిపట్ల తనకుగల వ్యతిరేకతను స్పష్టం చేసింది ఆయా మధ్యప్రాచ్యరాజ్యాలలో అధిక సంఖ్యాక దేశాలు ఈ యుద్ధ కూటములు తమ స్వాతంత్ర్యానికే భంగకరమని స్పష్టంచేస్తుండగా, డల్లెస్ మాత్రం నేటికీ తాము ఆసియా ఆఫ్రికా రాజ్యాల మేలు కొరకే ఇట్టి కూటములను ఏర్పరుస్తున్నామని ప్రకటించటం ఆశ్చర్యకరం

ఇట్టి సైనికకూటమిలో పాకిస్తాన్ సభ్యత్వదేశంగా చేరటం శోచనీయం. అంతేకాదు ఆ కూటమి సమావేశాలను కరాచీకోజరిపించటం, కాశ్మీర్ సమస్యపై ఆ కూటమిచేత ఒక తీర్మానం చేయించటం మరింత గర్హ్యనీయం

కాశ్మీర్ సమస్య ఐ రా సలో చర్చనీయాంశంగాఉన్న దిగనుక ఈ కూటమి ఆ సమస్యను చర్చించదని బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ మూడు రోజుల క్రితం ఢిల్లీలో ప్రకటించారు కాని అందుకు విరుద్ధంగా కాశ్మీర్పై కరాచీ సమావేశం తీర్మానించింది

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు, భారతదేశంతో విలీనీకరణను ధ్రువపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది కాశ్మీర్ ప్రజలకు సంబంధించినంతవరకు ఈసమస్యపరిష్కారమైనట్లేనని కాశ్మీర్ ప్రధాని గులాం బక్షీ ఏనాడో స్పష్టం చేశారు అట్టి కాశ్మీర్ సమస్యను తిరగదోడటానికి మాత్రమే ఉపయోగపడే పద్ధతిలో ఆగ్నేయాసియా కూటమి, కాశ్మీర్లో ప్లెబిసైట్ జరగాలని తీర్మానించడం, [illegible] సత్యాన్ని కప్పిపుచ్చ[illegible] మాత్రమే చేసే తీర్మానంగా భావించవలసియుంటుంది

ఆగ్నేయాసియా కూటమి సభ్యులు కొందరు బాగ్దాద్, అట్లాంటిక్ కూటములలోసైతం సభ్యులుగావున్నారు ఇట్టి యుద్ధ కూటములపట్ల భారతప్రభుత్వం మొదటినుండీ తనప్రతికూలతను స్పష్టంచేస్తూవచ్చింది ఇట్టియుద్ధ కూటమి, కాశ్మీర్ సమస్యపై తీర్మానించటం భారత ప్రభుత్వాన్ని రెచ్చగొట్టేందుకేనని చెప్పవలసి ఉంటుంది

ఇట్టి కవ్వింపు తీర్మానాలు సమస్యలను పరిష్కరించలేవు ఫ్రెంచి విదేశాంగమంత్రి పినే ప్రసంగిస్తూ ప్రస్తుతమున్న రెండు కూటములను శాశ్వతం చేసే మార్గాంతనకు సమ్మతం కాదని, పశ్చిమరాజ్యాల విదేశాంగ విధానంతో తాను తీవ్రంగా భేదిస్తున్నానని స్పష్టం చేశారు కానికాశ్మీర్ సమస్యపైకూటమి చేసిన తీర్మానం, అందుకు విరుద్ధంగా రెండు కూటములను శాశ్వతంచేసే పద్ధతిలో ఉన్నది

పాకిస్తాన్ ప్రభుత్వాధికారులు ఇట్టి తీర్మానం ఆమోదించబడినందుకు బహుశా సంతసించవచ్చు కాని ఇట్టి చర్యల ద్వారా, పాకిస్తాన్ మరింతగా సామ్రాజ్యవాదుల చేతిలో ఆటవస్తువుగా తయారు కాగల ప్రమాద మున్నది ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో ఎక్కువ దేశాలు యుద్ధకూటములపట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తూండగా, పాకిస్తాన్ మాత్రం మరింతగా సామ్రాజ్యవాదుల అండచేరటం ఏమాత్రం వాంఛనీయంకాదు పాకిస్తాన్ క్షేమానికే అదివిరుద్ధం పాకిస్తాన్లోని ప్రజాస్వామ్య శక్తులు, ఈ పరిణామాన్ని నిరోధించటానికి తీవ్రకృషి చేయవలసియుంటుంది

వ్యాఖ్యలు విమర్శలు

కొత్తబడ్జెట్లో నాగార్జునసాగర్ నిర్మాణానికి అత్యల్ప ధనం

హిందుస్థాన్ షిప్యార్డు అభివృద్ధికి రు. 90 లక్షలు మాత్రమే కేటాయింపు

రు 122 కోట్ల ఖర్చుతో 32 లక్షల యకరాల భూమిని సాగులోకి తేగల నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి భారత ప్రభుత్వం 1956 57 బడ్జెట్లో అన్ని ప్రాజెక్టుల కన్న తక్కువ మొత్తాన్ని కేటాయించింది

భారత ప్రధాని యీ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిపి మూడు నెలలైనా కాకముందే, మూడేమూడుకోట్లు దీని నిర్మాణానికి ప్రభుత్వం ఖర్చుచేయ దలచుకుందంటే, ఆశాభంగం పొందని ఆంధ్రుడు ఉండడు

1946 లో ప్రారంభింపబడిన భాక్రానంగల్ ప్రాజెక్టు (పంజాబు) నిర్మాణానికి ఖర్చు అయే రు 159 కోట్లలో భారత ప్రభుత్వ మింతవరకు రు 118 కోట్లు ఖర్చుపెట్టింది 1956-57 లో యింకొక రు 20½ కోట్లు ఖర్చుపెట్ట దలచుకుంది

1948 లో ప్రారంభింపబడి 1958 59 లో పూర్తి కానున్న దామోదర లోయ ప్రాజెక్టు (బీహార్) నిర్మాణానికయే రు 100 కోట్లలో యిప్పటికి రు 72 కోట్లు ఖర్చు చేసింది నూతన సంవత్సరంలో రు 16 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయడానికి సొమ్ము కేటాయించి ది

హీరాకుడ్ ప్రాజెక్టు (ఒరిస్సా) నిర్మాణానికవసరమైన రు 70 కోట్ల 78 లక్షలలో రు 46 కోట్లు యిదివరకే ఖర్చు చేయబడింది 1956 57 లో మరో రు 18 కోట్లు కేటాయింపబడింది

బీహార్ - నేపాల్ సరిహద్దులో నిర్మింపబడుతున్న కోసీ ప్రాజెక్టు ఖర్చులక్రింద రు 8 కోట్లు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకొంది

చాంబల్ ప్రాజెక్టు (మధ్యభారత్) నిర్మాణానికి రు 5¾ కోట్లు, కోయనా ప్రాజెక్టు (బొంబాయి) కు రు 4¼ కోట్లు కొత్త బడ్జెట్లో కేటాయించబడింది

ఇవన్నీ 1960 లోగా పూర్తికావలసిన ప్రాజెక్టులు

కాని, 122కోట్ల ఖర్చుతో నిర్మింపవలసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి రు 3 కోట్లు మాత్రమే 1956 57 లో ఖర్చుచేయబడుతుంది

ఇతర రాష్ట్రాలలో ప్రాజెక్టులు చురుకుగా నిర్మింపబడుతున్నందుకు ఆంధ్రులెవ్వరికీ అసూయ చెందరు కాని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తొలి సంవత్సరం రు 1 కోటి, 2వ సంవత్సరం 3 కోట్లు - ఈ విధంగా అతిస్వల్పమైన మొత్తాలు ఖర్చుచేస్తే, ఎన్ని దశాబ్దాలకీ మహోత్తరనిర్మాణం పూర్తి అవుతుందోనని సహజంగా వారు ఆందోళన చెందుతారు

నూతన విశాలాంధ్ర ప్రభుత్వమైనా, ఉభయ ప్రాంతాలకూ వినియోగించే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఉదారంగా ధనం కేటాయించేటట్లు కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తేవాలి

◆ ◆ ◆

భారతదేశానికంతకూ ఏకైక నౌకా నిర్మాణ కేంద్రంగావున్న విశాఖపట్నం హిందూస్థాన్ షిప్యార్డు అభివృద్ధికి భారత ప్రభుత్వం రు 89 లక్షల 78 వేలు మాత్రమే కొత్త బడ్జెట్లో కేటాయించడం ఎవరికైనా ఆశాభంగం కలిగించక మానదు

ఈ కంపెనీ పెట్టుబడి రు 4¼ కోట్లు ఇదులో ప్రభుత్వం షేర్లు రు 3¼ కోట్లు 1951 52 లో రు 1 కోటి 82 లక్షలు, 1952 53లో రు 47½ లక్షలు, 1954 55 లో రు 50 లక్షలు, 1955 56 లో రు 50 లక్షలు - ఈ షిప్ యార్డుకు ప్రభుత్వం ఖర్చు చేసింది

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ జె. ఎ. దీలీ ఆల్బేనియాలో రాయబారిగా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 7

రోమ్లో భారత రాయబారిగా వుటున్న శ్రీ జె ఎ దీలీని ఆల్బేనియాలో కూడా భారత రాయబార వ్యవహర్తగా భారత ప్రభుత్వం నియ

ఈనాముల బిల్లుపై సెలక్టు కమిటీ నివేదిక

మార్చి 15 వ తేదీ నాటికి శాసనసభకు సమర్పణ

కర్నూలు, మార్చి 8

ఈనాముల బిల్లుపై సెలక్టు కమిటీ నివేదిక తను శాసనసభ సమర్పించే గడువును మార్చి 15 వ తేదీవరకు పొడిగించడానికి ఆంధ్ర శాసనసభ అంగీకరించింది

లోగడ జరిగిన తీర్మానం ప్రకారం ఈ నివేదిక ఫిబ్రవరి 28 వ తేదీనాటికి శాసనసభకు సమర్పించాల్సి వుంది

సెలక్టు కమిటీ చేసిన సిఫార్సుల లోని కొన్ని అంశాలపై ప్రభుత్వ న్యాయశాఖవారి సలహాలు తీసుకోవలసి వున్నదనీ, అందుకుగాను మార్చి 15 వ తేదీవరకు గడువుపొడిగించాలని రెవెన్యూమంత్రి చంద్రమౌళి గారు కోరారు

ఎస్టేటుల్యాండు ఆక్టులో మినహాయించబడిన కొన్ని రకాల యినాములకుకూడా ఆ చట్టం వర్తింప చేసేందుకుగాను ప్రస్తుతబిల్లు ఉద్దేశించబడింది

ఉత్పత్తితోబాటు కార్మికుల వేతనాలు పెరగడంలేదు

రాజ్యసభ[illegible] శ్రీ జె. వి. కె. వల్ల[illegible]

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 8

దేశంలో ఉత్పత్తిపెరిగినా వేతనాలు పెరగడంలేదనీ, ఉత్పత్తిని పెంచడంలో ప్రధానపాత్ర నిర్వహించే కార్మికునికి న్యాయం కలుగనిదే సోషలిస్టు సమాజ నిర్మాణం ఏవిధంగా సాధ్యమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె వి కె వల్లభరావుగారు నిన్న రాజ్యసభలో బడ్జెట్పై జరిగిన చర్చ సందర్భంలో ప్రశ్నించారు

శ్రీ వల్లభరావుగారు తమ ప్రసంగంలో యిలా అన్నారు ఈ బడ్జెటును ప్రతిపాదించినందుకు ఆర్థిక మంత్రిని పలువురు సభ్యులు అభినందించారు సంక్షేమ ప్రభుత్వం సంపద అభివృద్ధి పొందడంమీద ఆధారపడుతుందా, లేక దాని సక్రమ వినియోగం మీద ఆధారపడుతుందా అని వీరిని నేను అడుగుతున్నాను

సోషలిస్టు సమాజ విధానం గురించి నేడు తరచు వినిపిస్తోంది సోషలిస్టు సమాజానికి కీలకం కార్మికులే కాని వీరిని అందరూ విస్మరిస్తున్నారు

పారిశ్రామికోత్పత్తి గురించిన లెక్కల వివరాల్లో కార్మికుల పాత్ర ఏ తరహాదీ తెలియజేయడంలేదు 1950 నాటికి ఉత్పత్తి 40 శాతం పెరిగింది కాని కార్మికుల జీతాలు నాటికి 15 శాతం మాత్రమే పెరిగాయి జీతాల పెంపుదల, ఉత్పత్తిలో వచ్చిన పెరుగుదలనుబట్టి ఉంటాయని చెప్పే ప్రభుత్వం ఇప్పుడు జీతాలలో ఇంకో 25% ఎందుకు పెంచదు?

ఆర్థికంగా వెనకబడిన దేశాల్లో ఋణగ్రస్త ద్రవ్యవిధానాన్ని అవలంబించవచ్చు పరోక్షపన్నుల విధానం కూడా అవసరం కావచ్చు కాని పన్నులు ప్రధానంగా ఎవరిమీద పడుతున్నాయనే విషయం చాల తీవ్రంగా ఆలోచించాలి

బోనస్ వాటాలమీద పన్ను లువేయడం హర్షదాయకమే కంపెనీలబిల్లుపై చర్చ జరిగినప్పుడు కమ్యూనిస్టుసభ్యులు ఈ బోనస్ వాటాల విధానాన్ని రద్దు చేయవలసిందని కోరారు దానికి కారణం ఈ బోనస్ వాటాలు పెట్టుబడికి చేరటం లేదు జమాఖర్చుల పుస్తకాల్లో మాత్రమే ఉండిపోతున్నాయి

అందుచేత ఈ నిధులను ఒకచోట చేర్చి, కొన్ని పరిశ్రమలకు పెట్టుబడిగా ఉపయోగించవచ్చును జనపనార మొదలైన కొన్ని పరిశ్రమల్లో ఇప్పుడు అదనంగా అభివృద్ధి అవసరంలేదు

ప్రస్తుతంవాటాదార్లకుపంచేలాభాలపై పన్నులు వసూలు చేస్తున్నారు పన్నులు చాలవు వాటాలకుకూడా పరిమితి ఏర్పరచాలి మన దేశంలో తగినంత పెట్టుబడి లభించని స్థితిలో వాటాలపై లాభాల రూపంలో మూలధనాలకు పెట్టుబడి చెల్లాచెదరవటం అభిలషణీయంకాదు ఈ లాభాలు తిరిగి ఎక్కువ సందర్భాలలో పెట్టుబడికి చేరడంలేదు అంతేకాదు, అధిక లాభాలపైపన్నుకూడా విధించాలి

ఋణగ్రస్త ద్రవ్యవిధానం వలన అధిక ధరలు ఎక్కువయ్యే అవకాశం యిప్పుడు ఉంది గనక అధిక లాభాలకు అవకాశం ఉంది అందుచే ఇప్పుడు ఈ అధికలాభాల పన్ను విధించడం చాలా అవసరం

అమ్మకం పన్ను ఎగవేసిన వారిపై తిరిగి కేసులు నడపడానికి ప్రభుత్వం నిశ్చయించడం ముదావహం కాని ఈ కేసులు విచారించడానికి పకడ్బందీగా ఉండే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి దీనితోబాటు వ్యక్తిగతంగా ఉండే ఆస్తిపై పన్ను వేయాలి"

ప్రధాని కర్ణాటక పర్యటన

హుబ్లీ, మార్చి 7

ప్రధాని నెహ్రూ బొంబాయి రాష్ట్రంలోని నాలుగు కర్ణాటకజిల్లాల పర్యటనకు మార్చి 31వ తేదీన బయలుదేరుతారని తెలుస్తోంది

ఆయన బీజాపూర్, బెల్గాం, ధార్వాడ, హుబ్లీ మున్నగు నగరాల్లో పర్యటిస్తారు

సర్వీస్ కమిషన్ పరీక్షలలో రాజకీయ ప్రశ్నలు

మద్రాసు శాసనసభలో సభ్యుని ప్రశ్న

మద్రాసు, మార్చి 8

ప్రభుత్వోద్యోగాలకు తీసుకొనే వారి రాజకీయ ధోరణులను తెలుసుకొమని పబ్లిక్ సర్వీస్ కమిషన్కు ప్రభుత్వము ఆదేశించి వుండలేదనీ, అది ప్రభుత్వాధీనంలోని స్వతంత్ర సంస్థ అనీ నేడు మద్రాసు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

1955 లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలలో 'ఆసియాలో కమ్యూనిస్టు ప్రమాదం'— అనే విషయాన్ని గురించి వ్యాసం వ్రాయవలసిందిగా కోరారనీ, అటువంటి రాజకీయ ప్రశ్నలు అడక్కుండా ప్రభుత్వం ఆదేశించాలనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె ఎ గోపాలన్ అడిగారు

స్వతంత్ర సంస్థ అయిన పబ్లిక్ సర్వీస్కమిషన్ తన యిచ్చవచ్చిన ప్రశ్నలు తయారుచేసుకోగలశక్తి వున్నదనీ, అయినాఅటువంటిప్రశ్నలు నిర్దిష్టమైనరీతిగా అభిప్రాయాలివ్వాలనే దృష్టితోగాక విద్యార్థి ప్రపంచ పరిజ్ఞానాన్ని తెలుసుకొనేటందుకై వేస్తారనీ శ్రీ సుబ్రహ్మణ్యంఅన్నారు

తమిళ దినపత్రికల్లోను, వార పత్రికల్లోను ప్రచురించిన ఉత్తమ కథలకు బహుమతులు యివ్వడానికి తమిళ రచయితల సంఘం నిర్ణయించింది

ప్రజాసభ స్పీకరుగా శ్రీ అనంత శయనం అయ్యంగారి ఎన్నిక

సభవారి ఏకగ్రీవామోదం

న్యూఢిల్లీ, మార్చి 8

శ్రీ అనంతశయనం అయ్యంగారు నేటి ఉదయం ప్రజాసభ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అయ్యంగారు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సభవారందరూ ఆయనకు హర్షధ్వానాలతో ధన్యవాదాలు అర్పించారు

సభానాయకుడు ప్రధాని నెహ్రూ, కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అయ్యంగారి దగ్గరకు వెళ్లి ఆయనను స్పీకరు స్థానం వరకు తోడ్కొని వెళ్ళినప్పుడు సభవారంతా తిరిగి దీర్ఘ హర్షధ్వానాలు చేశారు

అంతవరకూ సభా వ్యవహారాలను సర్దార్ హుకుంసింగ్ నడిపించారు అప్పుడు అయ్యంగారు ఆ బాధ్యతను ఆయన వద్దనుంచి స్వీకరించారు

నేడు ప్రశ్నాసమయం ముగియగానే సభవారు స్పీకరు ఎన్నిక కలాపాన్ని చేపట్టారు సర్దార్ హుకుంసింగ్ స్పీకరు స్థానంలో కూర్చొని సభావ్యవహారాలను నడిపించారు

స్పీకరు పదవికి ప్రధాని నెహ్రూ శ్రీ అనంతశయనం అయ్యంగారిపేరును సూచించారు పార్లమెంటరీ వ్యవహారల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఆ ప్రతిపాదనను బలపరిచారు

ఆ ప్రతిపాదనపై సర్దార్ హుకుంసింగ్ సభవారి అనుమతిని కోరగా సభవారంతా ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియపరిచారు అప్పుడు ప్రధాని నెహ్రూ, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలు అయ్యంగారిని స్పీకరుస్థానంవద్దకు తోడ్కొని వెళ్లారు

సోవియట్ శాంతి ప్రతిపాదనలు చేస్తే ఆలోచన చేస్తాం

అమెరికా అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, మార్చి 7

అమెరికా అధ్యక్షుడు ఐసెన్హోవర్ నేడు పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తూ మధ్యప్రాచ్యంలో ఘర్షణలు ఎదురుతున్నవారి మధ్య స్నేహం, సద్భావాలు కలిగించేటందుకే బ్రిటనూ, అమెరికా పనిచేస్తున్నాయన్నారు స్నేహం, సద్భావాలు కలిగించగలిగిన నాడే రోజూ ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఈ ప్రమాదం తప్పుతుందన్నారు

జనరల్ గ్లబ్ను జోర్డాన్ రాజు బర్తరఫ్ చేయడం గురించి బ్రిటన్లో చర్చ జరగడం అవసరంకాని, వాషింగ్టన్లో చర్చించడం మంచిది గాదన్నారు అయినా ఆ బర్తరఫ్ చేయడాన్ని అంత చులకనగా చూడరాదన్నారు

ఇజ్రాయలూ, అరబ్బు రాజ్యాలూ తమ వివాదంలో ఐ రా స సలహాను అనుసరించాలన్నారు

ఈ వారంలో బుల్గానిన్ తాము వ్రాసిన లేఖనుగురించి చెప్తూ, ప్రపంచోద్రిక్తతలను శాంతింప చేయడానికై సోవియట్ చేసే ప్రతిపాదనలపై కొంతకంటా ప్రయత్నిస్తామని ఐసెన్హోవర్ అన్నారు తన బాబు చూడగానే మాస్కో తెలిపినసంతృప్తికి ఐసెన్హోవర్ సంతోషం తెలిపారు

డల్లెస్ ధోరణిపై ఐ. రా. స. వర్గాల విమర్శ

ఐ రా స కార్యాలయం, మార్చి 7

కాశ్మీర్ సమస్యపై ఆగ్నేయాసియా కూటమి విదేశాంగమంత్రుల కౌన్సిల్ వెలిబుచ్చిన అభిప్రాయానికి రూపందిద్దినది డల్లెసే అని ఐ రా స వర్గాలు గట్టిగా అనుకుంటున్నారు త్వరలో నెహ్రూతో డల్లెస్ జరపగల సంప్రతింపుల సత్ఫలితాలను బేఖాతరుగల అవకాశాలను డల్లెసే ఇలా చేతు గార పాడుచేసుకున్నాడని ఈ వర్గాలవారు విమర్శిస్తున్నారు

ఆగ్నేయాసియా కూటమి విదేశాంగ మంత్రుల కౌన్సిల్ సమావేశంలో కాశ్మీర్ సమస్య చర్చకు రావడాన్ని బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ వ్యతిరేకించారని కూడా ఐ రా స వర్గాల్లో అనుకుంటున్నారు

అయితే కాశ్మీరు సమస్యపై ఆగ్నేయాసియా కౌన్సిల్ వెలిబుచ్చిన అభి[illegible] "ఏకగ్రీవం" అ[illegible] జరగడం కూడా డల్లెస్ ప్రయత్న ఫలితమే అని వీరు అనుకుంటున్నారు

జూలైలో ప్రధాని పశ్చిమ జర్మనీ పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 8

లండన్లో కామన్వెల్తు ప్రధానుల మహాసభ ముగిసిన తర్వాత జూలై రెండవవారంలో తాను పశ్చిమ జర్మనీలో పర్యటించడానికి వెళ్ళనున్నట్లు ప్రధాని నెహ్రూ నేడు ప్రజాసభ ప్రశ్నాసమయంలో ప్రకటించారు

ఆఫ్రికా, ఆసియా, అమెరికా, ఆస్ట్రేలియా మున్నగు ప్రాంతాల నుంచి తనకు షుమారు 15 ఆహ్వానాల వరకూ వచ్చాయనీ అదేశాలన్నింటికీ వెళ్ళటం సాధ్యంకాదనీ ఆయన చెప్పారు

లండన్ వెళ్ళిన తర్వాత ఒక్క పశ్చిమ జర్మనీకి తప్ప మరెక్కడికీ వెళ్ళరాదని తాను నిశ్చయించుకొన్నట్లు ఆయన చెప్పారు

ప్రధానికి పలుదేశాల నుంచి ఆహ్వానాలు

న్యూఢిల్లీ, మార్చి 7

తమతమ దేశాలను సందర్శించవలసిందిగా ప్రధాని నెహ్రూకు పలు దేశాలనుంచి ఆహ్వానాలు వస్తున్నాయనీ అయితే ఆ దేశాలకు ఇతర వెళ్ళే తీరిక ప్రధానికి ఉండబోదనీ విదేశాంగ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు

ఇండియాపై దక్షిణ కొరియా ఆరోపణ

ఐ రా స కు దరఖాస్తు

న్యూయార్కు, మార్చి 7

కొరియా యుద్ధఖైదీలు స్వదేశానికి వెడతామన్నా భారతప్రభుత్వం వెళ్ళనివ్వక బ్రెజిల్ పంపనదనీ, యుద్ధఖైదీలు కొరియా జెండా తీసుకొని ప్రదర్శన జరిపినప్పుడు వారిని లాఠీ ఛార్జి చేసి హింసించారనీ, గాయపడినవారికి వైద్య కూడా చేయించక బాధపెట్టారనీ నేడు దక్షిణకొరియా రాయబార వర్గం ఐ రా స కార్యదర్శికి ఇండియాపై ఆరోపణలు చేస్తూ వ్రాసింది

ఇండియాలో వున్న కొరియా యుద్ధఖైదీలకు సరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపే హక్కును ఇండియాప్రభుత్వంనుంచి సంపాదించిపెట్టవలసిందిగా దానిలో కోరారు

ఇది వట్టి అభాండమనీ, ఇట్లాంటి దేమన్నా వుంటే ఇంతవరకే ఐ రా స సెక్యూరిటీ దాని [illegible] వుండేవారనీ ఐ రా [illegible] లో భారత ప్రతినిధివర్గ సభ్యులొకరు అన్నా[illegible] భారతదేశంలో తమకు ఆదరం [illegible]కిందని యుద్ధఖైదీలే చేసిన ప్ర[illegible]లను ఆయన ఉత్తరదేశారు

కామినీ కుమారద[illegible] బహిష్కరణ

ఢక్కా,

పాకిస్తాన్ కేంద్రమంత్రి[illegible] కుమారదత్తాను యునైటెడ్[illegible] సిప్ పార్టీ నుంచి బ[illegible] మంత్రివర్గంనుంచి పార్టీ రాజీనామా పెట్టాలన్న[illegible] పాటించనందుకై జరిగింది

కయిరో యూనివర్సి[illegible] భాషాభ్యాసానికి సౌకర్యాలు కల్గించ[illegible] డానికి ఈజిప్టు ప్రభుత్వం నిశ్చయించింది

రైల్వే కార్మిక సంఘాల పట్ల ప్రభుత్వ పక్షపాత వైఖరి

ప్రజాసభ చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనంద నంబియార్ విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 8

రైల్వే కార్మికసంఘాలపట్ల కేంద్ర రైల్వేశాఖ పక్షపాతవైఖరి అవలంబించుచూందని ఉదాహరణలతో సహా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనందనంబియార్ ప్రజాసభలో నిన్న జరిగిన చర్చలో తెలియజేశారు

శ్రీ నంబియార్ తమ ప్రసంగంలో యిలా అన్నారు

'రైల్వేకార్మికులలో నేడు నూటికి 55 మందికి రు 78/ల చొప్పున వేతనాలుయిస్తున్నారు కాని రైల్వేలకు ప్రతిసంవత్సరం 80 కోట్లు ఆదాయం ఎక్కువ వస్తోంది అంటే దీనినిబట్టి రైల్వే కార్మికులు జాతీయాదాయం పెంపుదలకోసం ఎంత త్యాగం చేస్తున్నారో స్పష్టం రైల్వే నిధిని ఏటా 15 కోట్లు నుండి ఈ సంవత్సరం 45 కోట్లకు పెంచించారు ఇవిగాక ఇంకా మిగులునుండి దేశవ్యయానికి చాలా సొమ్ము యిచ్చారు

ఈ అన్నిటినిబట్టి కార్మికులు తమ కనీసవేతనాన్ని పెంచాలని కోరడం అన్నివిధాలా సమంజసంగా కనబడుతుంది అందుచేతనే మరొక వేతనాల కమిషన్ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను ప్రభుత్వ యాజమాన్యానున్న పరిశ్రమల్లో కార్మికుల సహకారం లేనిదే ఆ పరిశ్రమలు పురోభివృద్ధి పొందడం సాధ్యంకాదు

రైల్వే పరిశ్రమ బాగోగులు కొద్ది మంది ఉద్యోగులకు సంబంధించిన సమస్య కాదు యావన్మంది ప్రజలకు సంబంధించిన విషయమని తెలియజేస్తున్నాను రైల్వేపనివారు నూటికి పనిచేసే వారేనన్న బ్రిటిష్ పరిపాలకుల మనస్తత్వం ఇంకా పోలేదు ఈ జాతీయ పరిశ్రమలో కార్మికులు కూడా భాగస్వాములేనన్న నూతన దృక్పథం అలవడలేదు

రైల్వే కార్మిక సంఘాల విషయములో నాయకుల వలననే చిక్కులు కలుగుతున్నాయని శ్రీ అలగేశన్ అన్నారు నేను నూటిగా అడుగుతున్నాను కొన్ని రైల్వే కార్మిక సంఘాలకు కేంద్ర రైల్వేశాఖ మద్దతు యిస్తున్నమాట వాస్తవమా కాదా? పోటీ సంఘాన్ని లేవనెత్తమని ప్రోత్సాహం యిచ్చారా లేదా? ఈ ముఠాకు చెందిన వారికి ఉచిత పాసులు, ప్రత్యేక సౌకర్యాలు యిస్తున్నారా లేదా? అంతే కాక ఈ ముఠాకు అనుగుణ్యంగా రైల్వే శాఖ క్రిందికి సర్క్యులర్లు కూడా పంపడం లేదా? ఎవరి పక్షాన్ని దుయ్యబట్టడం లేదా?

ప్రథమ ప్రణాళిక కాలంలో ఖర్చుపెట్టిన 432 కోట్ల కనుగుణ్యంగా అభివృద్ధి సాధించలేదు ఈ అంతటిలోను ప్రయాణికుల సౌకర్యానికి ఖర్చుపెట్టినది 15 కోట్లు మాత్రమే ప్రస్తుత మండలాలను యింకా చిన్నవి చేయడానికి తగిన సమయంకోసం చూస్తున్నామని మంత్రిగారు చెప్పి రైల్వే పునర్విభజన విఫలమైందని అంగీకరించినందుకు చాల సంతోషం ?

పంజాబులో హిందీ పంజాబీ భాషా ప్రాంతాలకు మండల సంఘాలు

అకాలీ నాయకుల సమాలోచనకు భారత ప్రభుత్వ తుది ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మార్చి 7

పంజాబు భవిష్యత్తును గురించి భారత ప్రభుత్వం తమ అంతిమ నిర్ణయాలను నేడు అకాలీ నాయకులకు తెలియపరిచింది ఈ నిర్ణయాంలో ప్రధానాంశం పెద్ద పంజాబు రాష్ట్రాన్ని నిర్మించి మండల సంఘాలను ఏర్పరచడం అనేది

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ నేటిఅర్ధరాత్రి పత్రికావారితో ప్రసంగిస్తూ పంజాబు సమస్యపై తమకూ, ప్రభుత్వానికీ జరుగుతున్న చర్చలు నేటితో ముగిశాయన్నారు

నేడు ప్రభుత్వ ప్రతినిధులకు, అకాలీ నాయకులకు గంటకు పైగా సంభాషణలు జరిగాయి

చర్చల [illegible] గురించి వ్యాఖ్యానించడానికి మాస్టర్ తారాసింగ్ ఒప్పుకొనలేదు. శిరోమణీ అకాలీదళ సమావేశం మార్చి 11 న అమృతసర్ లో జరుగుతుందనీ, అప్పుడు ప్రభుత్వ ప్రతిపాదనలను అక్కడ చర్చిస్తామని [illegible] చెప్పారు ఈ ప్రతిపాదన[illegible] [illegible] అప్పుడే [illegible] ఆ సమావేశం [illegible] జరుగుతుందని కూడా [illegible] చెప్పారు

ఈ సమస్యను శిరోమణీ అకాలీ జనరల్ కౌన్సిల్ సభ్యుల సహాయ[illegible] పరిష్కరిస్తా మన్నారు [illegible] ప్రతిపాదనలను అంగీకరించ[illegible], తిరస్కరించడమో ఏదైనా [illegible] వలసినవారు వారేనన్నారు

[illegible] సమస్య చిన్నసమస్య [illegible] అది ఒక్క పంజాబుకేగాక [illegible] దేశానికి ప్రధానమైన [illegible] అందుకనే తనకు అంతి[illegible] వున్నదనీ ఆయన తెలియ[illegible] సమస్యా పరిష్కారం [illegible] మీదా, ఇతరుల [illegible] న్నదన్నారు తను [illegible] సంప్రదించి ఈ సమ[illegible] డానికి తాము [illegible]

ప్రభుత్వ ప్రతిపాదనలను కౌన్సిల్ సభ్యులు తిరస్కరించే అవకాశాలేమైనా వున్నాయా అని ప్రశ్నించగా అందుపై ఆయన వ్యాఖ్యానించనిరాకరించారు ఈ పంజాబుసమస్య దేశ నిశ్చితకి చాలప్రధానమైనసమస్య అనీ, దానిమీద ఏలాంటి వైరుధ్యంవున్నా దాని పరిణామాలు దేశమంతటిమీద పడతాయనీ ఆయన అన్నారు

మార్చి 11 న సమావేశానంతరం కౌన్సిలు నిర్ణయాలను వెంటనే ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు

పంజాబు భవిష్యత్తు విషయమై ప్రభుత్వం తన నిర్ణయాలను అంత వరకూ ప్రకటించదని ఢిల్లీవర్గాలలో అనుకొంటున్నారు

మార్చి 11 వ తేదీ తర్వాత అకాలీ నాయకులూ, ప్రభుత్వ ప్రతినిధులూ మరొకసారి సమావేశంఅయ్యే అవకాశం లేకపోలేదని కూడా అంటున్నారు

నేటి సమావేశం ముగియగానే పంజాబు కాంగ్రెసుఅధ్యక్షుడు గ్యానీ గురుముఖ్‌సింగ్ ముసాఫర్, పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ ఖైరాన్‌కి ఫోనుచేసి రేపు అంబాలలో కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి పండిత పంత్ ను కలుసుకొన వలసిందని చెప్పారు

పండిత పంత్ రేపు ఇక్కడనుంచి పంజాబు సర్యటనకు బయలుదేరుతున్నారు

చర్చలు ముగిసిన తర్వాత మధ్యవర్తులుగా వ్యవహరించిన సర్దార్ బలదేవ్‌సింగ్, సర్దార్ జోగేంద్ర సింగులు మాస్టర్ తారాసింగ్‌తో కొంతసేపు సంభాషణలు జరిపారు

నేటి సమావేశంలో ప్రభుత్వ అకాలీ నాయకుల ముందుంచిన ప్రతిపాదనలను రేపు మాస్టర్ తారాసింగ్ కు లిఖితరూపంగా అందించగలరని చెప్పారు

ప్రభుత్వ ప్రతినిధులతో ఇంకొక గంటకు సమావేశం ప్రారంభమౌతుందనగా మాస్టర్ తారాసింగును కలుసుకొనగా ఇప్పుడు పరిస్థితి తుఫానుముందులో పడిందనీ పరిష్కార సాధనకు తామంతా ఆతురత చూపుతున్నామని చెప్పారు తాము తమ శాయశక్తులా ప్రయత్నించగలమనీ అయినా అంతా ప్రభుత్వం చేయనున్న ప్రతిపాదన మీదే ఆధారపడి వుంటుందనీ ఆయన అన్నారు

మాస్టర్ తారాసింగ్ రేపురాత్రి బయలుదేరి అమృతసర్ వెళతారు

పంజాబీరాష్ట్రం వాంఛ ఈమండల సంఘ ప్రతిపాదన ద్వారా తీరుతుందా లేదా అన్న సమస్యను ఇప్పుడు అకాలీదళ కౌన్సిల్ వారు తేల్చవలసి వుంది

ప్రభుత్వ ప్రతిపాదనలు

ప్రభుత్వం అకాలీల ముందుంచిన ప్రతిపాదన వివరాలివి

పంజాబీ హిందీ భాషాప్రాంతాలకు మండల సంఘాలుంటాయి భాష, సంస్కృతి, విద్యాబోధ, స్థానిక పరిపాలనా వ్యవహారాలలో ఈ సంఘాలకు కొన్ని అధికారాలుంటాయి ఈ సంఘాల నిర్ణయాలు మొత్తం రాష్ట్ర శాసనసభకు సలహా ప్రాయంగానే వుంటాయికాని ఆదేశాలుగా మాత్రం వుండవు కాగా ఆ సలహాలను ఆదేశాలుగానే పాటించే సుసాంప్రదాయాన్ని శాసనసభ పాటిస్తుంది

ప్రావిడెంట్ ఫండ్ స్కీము విస్తరణ

కేంద్ర కార్మికమంత్రి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 7

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్ ప్రణాళికను పరిశ్రమలన్నింటికీ రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో వర్తింప చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు అయితే ఆ పరిశ్రమ శాఖలో దేశం మొత్తంమీద 10 వేలమందికి తక్కువ కాకుండా పనిచేస్తూండాలి

ఈ విస్తరణవలన ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు పొందే కార్మికుల సంఖ్య రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు దేశంలోని ప్రతి పారిశ్రామిక కార్మికునికీ ఈ సౌకర్యం వర్తింప చేయాలని ప్రభుత్వోద్దేశించిందన్నారు

ఈ ప్రణాళిక 1952 నవంబరులో ప్రారంభించబడింది ఇప్పటివరకు 15 లక్షల 40 వేలమంది కార్మికులకు ఇది వర్తిస్తుంది ఆరు పరిశ్రమలలో— సిమెంటు, సిగరెట్లు, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇంజనీరింగ్ వర్క్సు, ఇనుము, ఉక్కు పరిశ్రమలలో 1960 ఫ్యాక్టరీలలో ప్రవేశపెట్టబడింది

1955 ఆఖరునాటికి ఈ నిధిలో 55 కోట్ల రూపాయలు చేరింది

'సీతమ్మా చెప్పావమ్మా'

రాజ్యసభలో ఒక సభ్యుని వేడికోలు

న్యూఢిల్లీ, మార్చి 7

రాజ్యసభలో నేడొక సభ్యుడు కనకద్రవ్యంమీద కస్టమ్సు సుంకం తొలగించవలసిందని ఆర్థిక మంత్రికి విన్నపాలుచేస్తే లాభంలేదని భావించి ఆయన భార్యకు విన్నపం చేసుకొన్నాడు

శ్రీ జస్వంత్‌రాయ్‌కపూర్ బడ్జెట్ పై ప్రసంగిస్తూ కనకద్రవ్యం గాజుల ఉత్పత్తికి పనికివచ్చే పదార్థమనీ, కనుక దానిమీదసుంకంవేయవద్దనీ చెప్పారు గాజులు మహిళల సౌందర్యాన్ని ఇనుమడింపజేసేవేకాకుండా అవి వారి సౌభాగ్య చిహ్నాలనికూడా ఆయన అన్నారు దేశంలోని మహిళలందరూ ఈ సుంకాన్ని నిరశించగలరన్నారు

ఈ సుంకాన్ని రద్దుచేసే విషయంలో ఆర్థిక మంత్రిని ఆయన సతి శ్రీమతి దుర్గాభాయి దేశముఖ్ ఒప్పించగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు

గనుల సెటిల్మెంటు బిల్లు

హైదరాబాదు, మార్చి 8

హైదరాబాదు శాసన సభవారు నేడు గనుల సెటిల్మెంటు బిల్లు ప్రథమ పఠనాన్ని ముగించారు

ప్రభుత్వం అవసరమని భావించిన ప్రదేశాన్ని గనుల వలసగా ప్రకటించి అక్కడ గృహనిర్మాణం, ప్రజారోగ్యం మున్నగు వ్యవహారాలను చేపట్టడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారమిస్తుంది

ఆగ్నేయాసియా కూటమి కార్యవర్గ నియామకం

కమ్యూనిస్టువ్యతిరేకకార్యకలాపాలకు ఒక ప్రత్యేకబ్యూరో ఉండాలని డల్లెస్ [illegible]

కరాచీ, మార్చి 7

ఆగ్నేయాసియా సైనిక కూటమికి ఒక శాశ్వత కార్యవర్గాన్ని నియమించేందుకూ, దాని కార్యస్థానాన్ని థాయిలాండ్ రాజధాని బాంకాక్‌లో ఏర్పరిచేందుకూ ఆ కూటమి విదేశాంగమంత్రుల కౌన్సిల్ సమావేశం నేడిక్కడ ఒక రహస్య సమావేశంలో తీర్మానించింది (కాశ్మీర్, పాక్ - ఆఫ్గన్ సరిహద్దు సమస్యలను గురించి ఈ సమావేశం నిర్ణయాలను వేరొకచోట ఇస్తున్నాం —సం) కూటమి దైనందిన వ్యవహారాలను ఈ కార్యవర్గం నిర్వహిస్తుంటుందట

ఇదే కాకుండా, ఈ కూటమికి చెందిన ఆయా దేశాల్లో ప్రభుత్వాలను పడగొట్టే చర్యలను అరికట్టేందుకు ఒక ప్రత్యేక బ్యూరోని కూడా బాంకాక్‌లోనే ఏర్పర్చాలనీ, అది ఈ దేశాల్లో కమ్యూనిస్టు పలుకుబడిని నిరోధించగలదనీ అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ఈ రహస్య సమావేశంలోనే ప్రతిపాదించారు

"ఈ బ్యూరో ఏప్రిల్ నెలాఖరులోగా ఏర్పడాలని నా అభిలాష" అని కూడా ఆయన అన్నారు

యుద్ధచర్యల భయం సన్నగిల్లింది కాబట్టి, విచ్ఛిన్నకరచర్యలప్రమాదమే ప్రస్తుతం ప్రధానమయినదని డల్లెస్ చేసిన వాదనతో తక్కిన సభ్యులందరూ ఏకీభవించారని తెలుస్తోంది

కాశ్మీర్ సమస్యపై పాక్ వాదనకు డల్లెస్ మద్దతు

ఈ రహస్య సమావేశానికిముందు మరొక రహస్య సమావేశంలో కాశ్మీరులో జనవాక్య సేకరణ జరగాలన్న పాక్‌దృక్పధాన్ని బలపరుస్తూ విదేశాంగమంత్రుల కౌన్సిల్ ఒక తీర్మానం చేసింది

దీనిని బలపరచడంలో అమెరికా ప్రభుత్వం, ఈ విషయమై మొదటి నుండీ అవలంబిస్తున్న దృక్పధాన్నే ఇప్పుడూ అనుసరిస్తున్నదని డల్లెస్ అన్నారు

కాశ్మీర్‌లో ఐ రా స ఆధ్వర్యాన జనవాక్య సేకరణ జరగాలని ఐ రా స 1952 లో చేసిన నిర్ణయాన్ని అమెరికా మొదటినుంచీ బలపరుస్తూనే ఉన్నదన్నారు

పాక్ - ఆఫ్గన్ సరిహద్దు విషయంలో డురాండ్ శ్రేణే ఈ సరిహద్దు అనే విషయమై అమెరికా ప్రభుత్వానికి ఎన్నడూ ఏలాంటి సందేహమూ లేదనీ, 1949 లో పాకిస్తాన్‌తో తాము దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్నప్పుడు ఈ డురాండ్ శ్రేణి సరిహద్దుని తాము గుర్తించామనీ డల్లెస్ అన్నారు

"డురాండ్ శ్రేణి వరకు ఉన్న పాకిస్తాన్ భూభాగానికి ఆగ్నేయాసియా కూటమి ఒడంబడికలోని నాలుగవ, ఎనిమిదవ నిబంధనలు వర్తిస్తాయి ఈ విషయంలో అనుమానాలూ, అస్పష్టతా లేకుండాఉండడం కోసమే ఈ విషయం చెబుతున్నాను" అని డల్లెస్ అన్నారు

ఆగ్నేయాసియా కూటమి ప్రాంతంలో సాయుధ దండయాత్ర ఎక్కడ జరిగినాసరే కూటమిలోని దేశాలన్నీ కలిసి తీసుకొనే చర్యలను గురించినవి ఆ రెండు నిబంధనలు

పాక్ అధికారవర్గాల ఆనందం

కాశ్మీరు, పాక్ - ఆఫ్గన్ సరిహద్దు సమస్యలు రెండింటి విషయంలోనూ ఆగ్నేయాసియా సైనికకూటమి విదేశాంగమంత్రుల కౌన్సిల్ తమను బలపరుస్తూ తీర్మానాలు చేయడం, పాకిస్తాన్ ప్రభుత్వ విధానాలకే ఒక విజయం అని పాక్ అధికారవర్గాలు సంతోషం వెలిబుచ్చాయి

ఈ రెండువిషయాల్లోనూ పాకిస్తాన్ దృక్పధాన్ని డల్లెస్ బలపరుస్తారని ముందుగానే వెల్లడికావడంతో, మంత్రుల కౌన్సిల్ తీర్మానాలు కరాచీ వర్గాల్లో పెద్ద ఆశ్చర్యం ఏమీ కలిగించలేదట

ఉక్కు గొట్టాల ఫ్యాక్టరీ

జంషెడ్‌పూర్‌లో ప్రారంభం

జంషెడ్‌పూర్, మార్చి 7

భారతదేశంలో మొట్టమొదటి ఉక్కు గొట్టాల ఫ్యాక్టరీకి ఇక్కడ బీహారు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హా నేడు ప్రారంభోత్సవం చేశారు

ఇది భారత బ్రిటిష్ పెట్టుబడులతో నిర్మించిన ఫ్యాక్టరీ ఏటా 12 వేల మైళ్ళ పొడవుండే ట్యూబులు ఈ ఫ్యాక్టరీలో తయారవుతాయి వాటి మొత్తం బరువు 90 వేల టన్నులు

ఈ ఫ్యాక్టరీలో టాటా కంపెనీకి ప్రధానమైన వాటావుంది

విజయవాడలో హత్య

విజయవాడ, మార్చి 7

విజయవాడ మహంతి పురంలో వడ్డాది తిరుపతమ్మ అనే [illegible] [illegible] [illegible] ఖర్చుపివేసి [illegible] యింటి [illegible] వదిలి వెళ్ళారు [illegible] 35 సంవత్సరాల వయస్సు ముగ్గురు పిల్లల తల్లి తిరుపతమ్మ భర్త పైడితల్లి తోళ్ళ పని కార్మికుడు అతను తెల్లవారు జామున బయటకు వెళ్లగా యీ హత్య జరిగింది హత్యాకారణాలు తెలియరాలేదు క్రైమ్ బ్రాంచి సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ వి యస్ రామచంద్రమూర్తి, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె ఇరాడీ దర్యాప్తు జరుపుతున్నారు బలత్కారంగా హత్య చేయబడినట్లు పంచాయితీదార్లు తీర్పు చెప్పారు

వియత్నాం సమస్యపై రష్యా-బ్రిటన్ సమావేశం

భారత ప్రతిపాదనకు బ్రిటన్ అంగీకారం

కరాచీ, మార్చి 8

వియత్నాం సమస్యను సమాలోచించడానికి సోవియట్ విదేశాంగమంత్రి మొలటావ్‌ను ఆహ్వానించవలసిందని భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్‌లాయిడ్ ఆమోదించినట్లు నిన్నరాత్రి ఇక్కడ ఫ్రెంచివర్గాలద్వారా తెలియవచ్చింది

ఫ్రెంచి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పినో ఇక్కడ లాయిడ్‌తో మాట్లాడుతూ, తాను ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నట్లు చెప్పారని ఫ్రెంచివర్గాలవా రంటున్నారు

ఉత్తర దక్షిణ వియత్నామ్‌లకు కలిపి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదనను దక్షిణ వియత్నాం తిరస్కరించడంతో ఈ సమస్య వచ్చింది దానికి బ్రిటిష్, సోవియట్ విదేశాంగ మంత్రుల సమావేశం జరపాలని చైనా - సోవియట్ ప్రభుత్వాలు పదే పదే విజ్ఞప్తులు చేస్తూవచ్చాయన్న విషయం పాఠకులకు విదితమే భారత ప్రభుత్వంకూడా ఇటీవలనే ఇటువంటి విజ్ఞప్తి చేసింది

లండన్ వార్తలు

ఏప్రిల్ నెలలోసోవియట్ ప్రధాని బుల్గానిన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నికిటాక్రుశ్చేవ్‌లు లండనుకు వచ్చినప్పుడు ఈ సమస్యపై చర్చలు జరగడం సంభవమని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నట్లు లండనునుంచి వార్తలు వస్తున్నాయి

వియత్నాం ప్రతిష్టంభనను తొలగించడానికి జెనీవామహాసభ సంయుక్తాధ్యక్షులైన బ్రిటన్, రష్యాలు సమావేశం అవాలని ఇటీవల భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తామంగీకరిస్తూ ఆ సమాచారాన్ని బ్రిటిష్ ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వానికి తెలియపరిచిందని ఈ వర్గాలవా రంటున్నారు

వియత్నాం యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంవారు ఇటీవల సమర్పించిన నివేదికలో ఉభయప్రాంతాల మధ్య సహకారం లేకపోవడంవల్ల విసుగు జనిస్తోందని పేర్కొన్నారు ఇటువంటి ప్రతిష్టంభన పరిస్థితులలో తాము పర్యవేక్షక సంఘ అధ్యక్ష భారాన్ని నిర్వహించడం కష్టంగా తోస్తోందని భారతదేశం అనవచ్చునని అభిజ్ఞవర్గాలవా రంటున్నారు

ఇప్పుడిక జరగవలసింది బ్రిటిష్, రష్యా సమావేశ ప్రతిపాదనను రష్యా లాంఛనప్రాయంగా అంగీకరించడమేనని వారంటున్నారు ఈ చర్చలు కేవలం ఉభయదేశాల విదేశాంగ మంత్రుల మధ్య మాత్రమే జరగాలని బ్రిటన్ పట్టుపట్టబోదనికూడా అంటున్నారు

జెనీవా మహాసభ కాలంలో ఈడెన్ విదేశాంగ మంత్రిగా వుండేవారు ఇప్పుడాయన ప్రధానమంత్రిగా వుంటున్నారు అందుకని ఈ చర్చలకోసం సోవియట్ విదేశాంగ మంత్రి మొలటావ్ స్వయంగా రావలసిన అవసరం లేదనీ, ఇప్పుడు బుల్గానిన్ వస్తున్నారు కాబట్టి ఆయనతోనే ఈ చర్చలు జరిపినా ఫరవాలేదనే ధోరణిలో బ్రిటిష్ ప్రభుత్వం వుందనీ రాజకీయవర్గాలవా రంటున్నారు

ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం ఎక్కువసహాయమివ్వాలి

సంక్షేమపథకాలపై ఖర్చుతగ్గిస్తున్నందుకు ప్రతిపక్షనాయకుని ఆక్షేపణ

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 8

గిరిజనుల,హరిజనుల సంక్షేమ పథకాలకు కేటాయించే మొత్తాన్ని నానాటికి తగ్గించుతున్నందుకు ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారు బడ్జెటు సాధారణ చర్చ ముగింపు సందర్భంలో తీవ్ర ఆక్షేపణ తెలియజేశారు

భూకమతాల పరిమితికి పరిశ్రమాధిపతుల లాభాల పరిమితికి ముఖ్యమంత్రి పోటీపెట్టడం తప్పు అని సుందరయ్యగారన్నారు భూసంస్కరణలను త్వరగా అమలు జరపడం అవసరమని చెప్పారు

నేడు ఆంధ్రశాసనసభలో బడ్జెటు సాధారణ చర్చ ముగింపు సందర్భంలో శ్రీ సుందరయ్యగారు ప్రసంగించుతూ యిలా అన్నారు

ప్రజలు రొట్టెలు అడిగితే ప్రభుత్వం రాళ్ళు యిస్తున్నదనీ నేను బడ్జెటుపై చేసిన వ్యాఖ్యపై ముఖ్యమంత్రి ప్రతివిమర్శ చేస్తూ నా వ్యాఖ్య సరికాదనీ, ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నదనీ అన్నారు కాని ముఖ్యమంత్రిగారి పార్టీ సభ్యులే బడ్జెటు చర్చలో ప్రసంగిస్తూ బడ్జెటును నాకన్నా ఘాటుగా విమర్శించడం గమనించే వుంటారనుకుంటాను ఈ బడ్జెటు ఆంధ్రదేశాన్ని ముందుకు తీసుకుపోకపోగా మరింత వెనక్కు తీసుకుపోతున్నదని రుజువు చేయవచ్చు

బడ్జెటులో ఏ ఏ పద్దు క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారో అంకెలు ఇచ్చారే గాని, ఆ ఖర్చువలన ఆ శాఖలో ఎంత అభివృద్ధి సాధించగలిగేదీ, ఆర్థికంగా ఎంత ముందుకు పోయేదీ తెలియజేయలేదు. ఫలానా ఖర్చువలన యేయే శాఖలో ఎంత అభివృద్ధివచ్చేదీ తెలిపే అంకెల వివరాలను బడ్జెట్ చివరలో అనుబంధంగాయిస్తే బాగుంటుంది

ప్రభుత్వ యంత్రాంగంమీదనే ఎక్కువ ఖర్చు పెడుతున్నాం వైద్యం, విద్యతదితర సమాజసంక్షేమశాఖలమీద ఖర్చును మినహాయించి ఖర్చును చెపుతున్నాను ఇది చాల ఎక్కువ ఖర్చు చిన్న ఉద్యోగుల జీతాలు పెంచాలని మేంచెప్పుతున్నాం వారి జీతాలు పెంచమంటూ, మరోప్రక్క ప్రభుత్వ యంత్రం మీద విపరీతంగా ఖర్చు పెడుతున్నారని చెప్పడం పరస్పర విరుద్ధం కాదా అనవచ్చు చిన్న ఉద్యోగుల మీద ఖర్చు పెడుతున్నది చాలతక్కువ గవర్నరు, మంత్రులు, కార్యదర్శుల మీద నెలకొలదీ రూపాయలు ఖర్చు పెడుతున్నారు వీరిమీద పెడుతున్న ఖర్చుకూ చిన్న వుద్యోగుల మీద పెడుతున్న ఖర్చుకూ వందరెట్లు వ్యత్యాసముంది ఈ వ్యత్యాసాన్ని తగ్గించాలని మేం కోరుతున్నాం పెద్ద ఉద్యోగులపై పెట్టే ఖర్చు తగ్గించి చిన్న ఉద్యోగుల జీతాలు పెంచండి రెండవ ప్రణాళికా కాలంలో మన జాతీయాదాయం నూటికి 25 వంతులు పెరుగుతుందంటున్నారు అదే కాలంలో క్రింది తరగతి ఉద్యోగుల ఆదాయం ఎంత పెరుగుతుందో చెప్పగలరా ? పెరగదనే చెప్పాలి

ఉద్యోగుల వైఖరి

కనీసం నాన్‌గజెటెడ్ ఉద్యోగులకు మద్రాసు రాష్ట్రంలో కల్పించిన విద్యా సౌకర్యాలైనా మన రాష్ట్రంలో కల్పించాలి ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచడం విషయంలోకూడ ప్రభుత్వ వైఖరి సవ్యంగా లేదు రెండు జిల్లాలలో ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని మొదట ప్రకటించారు కాని ఇప్పుడు ఒక నెల్లూరు జిల్లాలో మాత్రమే ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను స్వాధీనం చేసుకుంటామని చెపుతున్నారు ఇలా స్వాధీనం చేసుకుంటే ఒక్కొక్క ఉపాధ్యాయునిమీద నెలకు 14, 15 రూపాయలు అదనంగా ఖర్చు పెట్టవలసివస్తు[illegible] సభ అనుమతిగాని, రాష్ట్రపతి అనుమతిగాని, అవసరంలేకుండానే గవర్నరుమీద వేలకు వేలు ఖర్చుపెట్టడానికి మీరు సిద్ధంగా వున్నారుగాని, ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాలు పెంచడానికి మీరు సిద్ధంగాలేరు మైనర్‌పంచాయితీలలో ఎన్నికలను రహస్య ఓటింగ్ పద్ధతి ప్రకారం జరిపితే రు 10 లక్షలు ఖర్చు అవుతుందనీ, డబ్బులేదు కనుక మార్కింగ్ పద్ధతి ద్వారా ఎన్నికలు జరుపుతామంటున్నారు ప్రజాస్వామ్యం అమలుజరపడానికి రు 10 లక్షలు ఖర్చు చేయలేరా ? ఈ సమస్యను పునరాలోచించాలని కోరుతున్నాను

జమీందారీ గ్రామాలలోని గ్రామోద్యోగులకు రైత్వారీ గ్రామోద్యోగులతోపాటు జీతాలు ఇస్తామని ప్రభుత్వం లోగడ వాగ్దానం చేసింది కానిబడ్జెట్‌లో యిందుకై కేటాయించింది యేమీలేదు ప్రభుత్వం వాగ్దానభంగం చేసింది

ప్రజలపట్ల ఉద్యోగుల వైఖరిలో కూడ మార్పు రాలేదు ఇతర ఉద్యోగులకు గవర్నరే నిరంకుశవైఖరిలో దారి చూపుతున్నారు గవర్నరు పటాటోపం, ఆయన వచ్చేటప్పుడు రోడ్లను నిర్మానుష్యం చేయడం వగైరాలన్నీ యిందుకు నిదర్శనం పోలీసు ఇన్‌స్పెక్టర్‌జనరల్, తక్కిన పోలీసు ఉద్యోగులు నిరంకుశ ధోరణి వలంబిస్తున్నారు ప్రజలు ఎన్నుకున్న మున్సిపాల్టీలనుకూడ ప్రభుత్వ ఉద్యోగులద్వారా నడపడానికి చూస్తున్నారు ప్రజలు ఎన్నుకున్న సంస్థలను ప్రజాప్రతినిధులే నడపడానికి అవకాశముండాలి

కమ్యూనిటీ ప్రాజెక్టులు

కమ్యూనిటీ ప్రాజెక్టులద్వారా దేశ పురోభివృద్ధిని సాధిస్తామంటున్నారు కమ్యూనిటీ ప్రాజెక్టులక్రింద రు 1 కోటి 30 లక్షలు కేటాయించారు ఇందులో రు 40 లక్షలు ఉద్యోగుల క్రింద, రోడ్లమీద రు 30 లక్షలు ఖర్చు అవుతున్నది ఇక సంక్షేమ కార్యక్రమాలమీద ఖర్చుపెట్టేది 60 లక్షలు మాత్రమే ఈ రకంగా ఖర్చుచేస్తే గ్రామసీమలు స్వర్గసీమలుగా ఎలా మారుతాయో అర్థంకాకుండా వున్నది

భూసంస్కరణలు

ముఖ్యమంత్రి వ్యవసాయదారుల గోష్ఠిలో ప్రసంగించుతూ హైకోర్టు జడ్జీలకు నెలాది రూపాయల జీతాలిస్తూ, పరిశ్రమాధిపతులకు లక్షలకొలదీ లాభాలు తీయడానికి అవకాశమిస్తుండగా ఒక్క భూకమతాలమీద వచ్చే ఆదాయాలకు మాత్రమే పరిమితులు విధించడం అన్యాయమని అన్నారు భూకమతాల పరిమితికీ, పరిశ్రమాధిపతుల లాభాలకూ పోటీపెట్టడంతప్పు పరిశ్రమాధిపతుల లాభాలకు పరిమితులు విధించాలని మేము కోరుతాం పెద్ద ఉద్యోగుల ఆదాయాలకు పరిమితి పెట్టాలనికోరతాం ఈపరిమితులు విధించమని కేంద్రాన్ని మీరు కోరండి

అంతేగాని, రెండింటికీ పోటీపెట్టడం సబబుకాదు వ్యవసాయకూలీలకు పేదరైతులకు భూమి వచ్చేవిధంగా భూమి పంచాలి వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించాలి పారిశ్రామికంగా వెనకబడివున్న దేశ పురోభివృద్ధికి భూసంస్కరణలు అవసరం

సంక్షేమ పథకాలపై ఖర్చు తగ్గింపు

ప్రభుత్వం సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు నానాటికీ తగ్గిస్తున్నది గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన రు 26 లక్షలలో రోడ్లక్రింద చేసే ఖర్చు తీసివేస్తే వారి సంక్షేమానికి అసలు ఖర్చుచేస్తున్నది రు 75 వేలు మాత్రమే.

హరిజనుల యిళ్ళస్థలాల సేకరణకు 54 లో రు 8 లక్షల 70 వేలు కేటాయించారు 55 లో 2 లక్షల 60 వేలు కేటాయించారు 56లో కేటాయింపును 2 లక్షలకు తగ్గించారు హరిజనులకు నీటి సౌకర్యాలు కల్పించడానికి 54లో 8లక్షల 90వేలుకేటాయించారు 55 లో దీన్ని 8 లక్షల 70 వేలకు తగ్గించారు 56 లో దీన్ని 3 లక్షలకు కుదించారు హరిజనుల అభ్యుదయం కోసం 55 లో 67 లక్షలు కేటాయించితే 56 లో 51 లక్షలకు తగ్గించారు విద్యపైన 55 లో 6 కోట్ల 70 లక్షలు కేటాయించారు 56 లో 6 కోట్లు మాత్రమే కేటాయించారు తిరుపతి విశ్వవిద్యాలయానికి రూ 3 లక్షల 50 వేలు మాత్రమే గ్రాంటు యిస్తున్నారు విశ్వవిద్యాలయం అభివృద్ధికి యీ స్వల్ప మొత్తం చాలదు

రెండవ ప్రణాళికలో అదనంగా 1 లక్షమంది విద్యార్థులకు ప్రాథమిక విద్య గరపడానికి వసతికల్పిస్తున్నారు కాని యేటా ప్రాథమిక విద్యకు అర్హులయ్యే పిల్లలు 2½ లక్షలమంది వుంటారు విద్యాభివృద్ధికి పెడుతున్న ఖర్చుఅవసరాలకేమీ సరిపోవడంలేదు

వైద్యశాఖ క్రింద 55లో 3 కోట్ల 40 లక్షలు ఖర్చు చేస్తే 56 లో యీ ఖర్చును 3 కోట్ల 30 లక్షలకు తగ్గించారు వ్యవసాయం మీద ఖర్చు పెరగనూలేదు తరగనూలేదు పశువుల వ్యాధుల నివారణకు, పరిశోధనకు ఎక్కువ ఖర్చుపెట్టాలి

నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మీద గత సంవత్సరంకన్నా రు 1కోటి 70లక్షలు ఎక్కువఖర్చు పెడుతున్నారు ఇది హర్షించ తగిన విషయమే కాని రెండో పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన అభివృద్ధిపథకాలు మొదటిప్రణాళికలో ప్రతియేటా పెట్టిన దానికంటే విద్యుచ్ఛక్తిమీద తక్కువ ఖర్చుపెడుతున్నారు అంతేకాకుండా విద్యుచ్ఛక్తి పథకాలక్రింద కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు సహాయంగా యిస్తున్న డబ్బుపై కేంద్రం వడ్డీ వసూలు చేస్తున్నది టాటా, బిర్లాలకు వడ్డీలేకుండా అప్పు యిచ్చినప్పుడు కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి వడ్డీలేకుండాఅప్పుయివ్వకూడదు? రాష్ట్రప్రభుత్వం ఆపథకాలనుండి పూర్తిఫలితాలుపొందకముందే కేంద్రం అప్పు వసూలు చేస్తున్నది రాష్ట్రప్రభుత్వం పూర్తి ఫలితాలు పొందినతరువాతనే కేంద్రం అప్పులను వసూలుచేయాలి

కేంద్రంనుండి అధికసహాయం పొందాలి

పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రరాష్ట్రానికికూడా ప్రణాళికా సంఘం జనాభా ప్రాతిపదికపై సహాయాన్ని యివ్వడంఅన్యాయం వెనుకబడిన ప్రదేశాలను పారిశ్రామికంగా అభివృద్ధిచేసే దృష్టితో ప్రత్యేక సహాయాన్నివ్వాలి బొంబాయి, బెంగాలు రాష్ట్రాలకు యిచ్చిన సహాయం జనాభా ప్రాతిపదికపై లేదు వారికి ఎక్కువ సహాయాన్ని కేంద్రం యిచ్చింది బొంబాయి, బెంగాలు రాష్ట్రాలలో పెట్టుబడిదారులున్నారు వారు పరిశ్రమలు స్థాపించగలరు ఆంధ్రలో అటువంటి పెట్టుబడిదారులు లేరు అందువలన ఆంధ్రలో పరిశ్రమలు స్థాపించేందుకు రాష్ట్రప్రభుత్వమైనా పూనుకోవాలి లేదా కేంద్రమైనా సహాయం యివ్వాలి ఆంధ్ర పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ సహాయం యివ్వమని కేంద్రంపై ఒత్తిడి తేవాలి రెవెన్యూలోటును భర్తీ చేస్తేనేగాని సహాయాన్ని యివ్వమని కేంద్రం అనడం సబబుగాదు,

మద్రాసుపంచాయితీ [illegible]

మద్రాసు, మార్చి [illegible]

చెన్న రాష్ట్రంలో ఈఏడాది జరగవలసిన పంచాయితీ ఎన్నికలు మరో రెండేళ్లకు వాయిదావేసినట్లు స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీరామస్వామి పడయాచి శాసనసభలో ప్రకటించారు 1952 లో తొలత పంచాయితీ ఎన్నికలు జరిగినప్పటినుంచీ జిల్లాబోర్డు ఎన్నికలూ ఆతర్వాత మునిసిపల్ ఎన్నికలూ జరిగాయనీ, ఇప్పుడు మళ్లా పంచాయితీ ఎన్నికలు జరిపితే ఆ భారాన్ని భరించడం కష్టమనీ ఆయన చెప్పారు

తూతికోరన్‌లో మార్చి 8 వ తేదీన 54 వేల ముత్యపు చిప్పలు దొరికాయట

సైకిలు పోయినది

26-2-56 తేదీ ఆదివారం ఉప్పులూరు కంకిపాడు రోడ్డుమీద ఉప్పులూరు వంతెనసమీపంలో యీ క్రింది గుర్తులుగలసైకిలు, స్టాండ్ వేసి యుంచగా ఎవరో దొంగిలించుకొని పోయారు గుర్తులు ర్యాలీ, కొత్తది నెం A T 18591 నలుపు మామూలు బ్రూక్ సీటు, ఫుల్ గేర్ కేస్ కలది టైర్ ట్యూబ్‌లు కొత్తవి ఈ సైకిలుజాడ తెలిపినవారికి తగిన బహుమతి యివ్వగలను

కిలారు వెంకట సుబ్బారావు,
(తండ్రి పుండరీకాక్షుడు) పెనమలూరు,
(పోస్టు), విజయవాడ తాలూకా

మా బిడ్డ .

1, 3 సంవత్సరముల మధ్య, శాకాహారులైన మగ బిడ్డలలో లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలవల్ల తెలుచున్నది.

తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు

ఎకాలంలో జమ్మివారిని సలహా చేయండి. !



JVT 370

చిరం లివర్ & స్ప్లీను వ్యాధులకు

జమ్మిస
లివర్‌క్యూర్
జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్సు మైలాపూర్ మద్రాసు 4

లేఖలు

ఊటసౌనల దిగువ భూముల సాగు

మహాశయా,

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలో (1) కుందేరు (2) దరివాడ అని పిలువబడు సౌన మాగాణి భూమి షుమారు 5 వేల ఎకరములకు పైబడిన విస్తీర్ణము వుండియున్నది. యావత్తు భూమికి స్వీ నీటిపారుదల వసతి ఏర్పాట్లు స్వంతదారులు భరిస్తూ యున్నారు. అందుకు ప్రతి 5, ఎకరములకు 1 స్పింగ్ ఛానల్ ఉంటూ యున్నది. ఒక్కొక్క ఛానల్‌కు ఏటా మరమ్మతు చేయవలసి వుండును. అంతేగాక ప్రతి 3, 4 ఏళ్ళకు గరువు ప్రాంతమైన కారణంచేత విపరీతంగా పూడిపోయి వందలాది ధనమును వెచ్చించినకేకాని లాభంలేకపోతూంది. ఐనా ప్రభుత్వం వారు ఎట్టి సహాయము చేయుటలేదు. పైగా శిస్తు మాత్రము నీటి తీర్వతో సహా వసూలు పరచుకుంటూ యున్నారు.

చిత్తూరు - అనంతపురం జిల్లాలోని చెరువుల సాగుబడి కొండ కాల్వ సాగుబడులకు వాటర్‌టాక్సు మినహాయించి నటుల వింటున్నాము. ఇందుకొరకు ఎంతో కాలము నుండి రైతాంగము ఆందోళన చేయుచూ యున్నది. అయినా ప్రభుత్వమువారు ఇప్పటికప్పుడు చెవిటిని పెడుతూ యున్నారు.

సౌనల రైతాంగము కాలమాన పరిస్థితులవల్లనైన ఎంతో వృధా వ్యయము సహితము భరించరావలసి యుంటూయున్నది. ఖర్చులు విపరీతంగా పెట్టినా పంట పండి వచ్చు వరకు నమ్మకోక్యము కాకున్నది. డెల్టా సాగుబడివలె నీటి గ్యారంటీ లేదు. కనీసం మునుగు పారుదల కూడా సాగుదార్లే స్వయంగా చేసుకోవలసి వున్నది.

కావున న్యాయమైన పద్ధతి అవలంబించి యీ భూములకు నీటితీర్వ తొలగించివేయ గోరుచున్నాను.

ఇట్లు,
సాంబయ్య,
[illegible] గుంటూరు జిల్లా

య [illegible] అమెరికా దేశ [illegible]

బజారు ధరలు

విజయవాడ, మార్చి 8
(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పాళ్లా		100	8	0
మూసా		100	0	0
నవరసు		65	0	0
వెండి 100 తులములకు		177	8	0
1 తులము		1	13	0

ధాన్యం ధరలు

పాతవి మాత్రకే

24 నెంబరు		23	8	0
వంకసన్నాలు		22	0	0
12 నెంబరు		21	4	0
అక్కుళ్ళు		21	4	0
కుసుమ		21	0	0
కోణామణి		21	0	0

బియ్యం ధరలు

24 నెంబరు		54	0	0
వంకసన్నాలు		49	0	0
12 నెంబరు		47	8	0
అక్కుళ్ళు		47	8	0
కుసుమ		47	0	0
కోణామణి		47	0	0

అపరాల ధరలు

మినుములు 240 శేరులు		58	0	0
కందులు	34/-	35	0	0
నల్ల పెసలు (మాగాణి)		38	0	0
పచ్చ పెసలు 280 శే॥		45	0	0
పచ్చ పెసలు (మెట్టవి)	28/-	43	0	0
సెనగలు (దేశవాళీ)		37	0	0
సెనగలు (పంజాబు)		33	0	0
ధనియాలు 90 శేరులు		31	0	0
ఉలవలు	31/	33	0	0
ఆముదాలు		32	0	0
పంచదార (ఉయ్యూరు)		38	5	6
బెల్లం మణుగు	3 8 0	4	8	0
మిర్చి ,,	18/	27	0	0
నీరుల్లి ,,		1	8	6
వెల్లుల్లి ,,		5	0	0
చింతపండు	5 0 0	6	12	0
నువ్వుల నూనె (మణుగు)		20	0	0
కొబ్బరినూనె డబ్బా		24	2	0
వేరుశెనగపప్పు 177 శే॥	50	52	0	0
,, నూనె మణుగు		14	8	0
,, చెక్ 160 శే॥		13	12	0
,, పట్టిపిండి 160 శే॥		15	8	0
కొబ్బరికాయలు 1,000 కి		143	0	0
పసుపు ప్రత్తి	200/-	270	0	0
ఎంచులు 100		104	8	0

వ్యాఖ్యలు - విమర్శలు

(2వ పేజీ తరువాయి)

ఈపరిశ్రమను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం 1952లో ఏ సి ఎల్ అను ఫ్రెంచి కంపెనీతో ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం యీ కంపెనీ షిప్‌యార్డ్సునునిర్వహించడంలో సాంకేతికంగా సహాయం చేయాలి. యంత్ర పరికరాల కొనుగోలు, ఓడల తయారీ, అమ్మకం మొదలైనబాధ్యతలన్నీ యీ కంపెనీ కివ్వబడ్డాయి.

కాని గత మూడు సంవత్సరాల అనుభవంలో యీ ఒప్పందం దండగ వ్యాపారమని రుజువైంది.

1952 నుంచి 55 వరకు—అనగా 3 సంవత్సరాలలో— ఏడాదికి సగటున రెండుఓడలనుకూడా యీ కంపెనీ తయారు చేయలేకపోయింది. ఒప్పందంప్రకారం ఏడాదికి 5 ఓడల చొప్పున తయారు కావలసియుంది.

ఈ కంపెనీ నియమించిన నిపుణుల సలహాపై షిప్‌యార్డ్ అధికారులు ఓడల కంపెనీలకు నిర్ణీత కాలంలో ప్రైవేట్ సప్లయి చేస్తామని అంగీకరించడం, కాని గడువు లోపల వాటి నిర్మాణం పూర్తికాకపోవడం పరిపాటయింది. ఏడాదికి 5 ఓడల చొప్పున నిర్మించడానికి ఒప్పందం కుదుర్చుకొన్న యీ సంస్థ అనేకసార్లు గడువులను పెంచుతూ వచ్చింది. తత్ఫలితంగా షిప్‌యార్డు ప్రతిష్ఠ నానాటికి దెబ్బ తింటూంది.

ఈ సమస్యపై 28 గ్గురు పార్లమెంటు సభ్యులతో కూడిన ఎస్టిమేట్స్ కమిటీ సమగ్ర విచారణ జరిపి, ఫ్రెంచి కంపెనీ ఒప్పందపు షరతులను బాహాటంగా ఉల్లంఘిస్తోందనీ, షిప్‌యార్డును నిర్వహించడం ద్వారా లభించు సాంకేతిక సహాయం నిరుపయోగం, హానికరం అనీ తన నివేదికలో స్పష్టంగా తెలియజేసింది. 1957లో ఒప్పందపు గడువు ఆఖరవుతుంది కాబట్టి ప్రభుత్వం ఆ తర్వాత మరొక విధంగా సాంకేతిక సహాయం పొందడానికి ప్రయత్నించడం మంచిదని సలహా యిచ్చింది.

ఇట్టి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తన బడ్జెట్ మెమొరాండంలో హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం "సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుం"దనీ, "అనుకున్న కార్యక్రమాన్ని అమలుజరుపుతో"ందనీ వ్రాసుకోవడం సత్యదూరం.

ఎస్టిమేట్స్ కమిటీ సూచించిన ప్రకారం ఫ్రెంచి కంపెనీ నుంచి భారత ప్రభుత్వం నష్టపరిహారాన్ని రాబట్టడం చాల అవసరం. 1957లో ఒప్పందపు గడువు పూర్తికాగానే దానితో తెగతెంపులు చేసుకొని, ఒక భారతీయ నిపుణుని సలహా క్రింద ఈ కంపెనీ పని చేసేటట్లు చూడాలి.

ఇండియా ప్రభుత్వం 1956 57 బడ్జెట్‌లో, కోస్తా నౌకల కొనుగోలుకు రు 2½ కోట్లు, సముద్రాంతర నౌకల కొనుగోలుకు రు 8 కోట్లు ప్రయివేటు కంపెనీలకు అప్పుగా ఇవ్వడానికి నిశ్చయించుకొంది. కాని ప్రభుత్వం షిప్‌యార్డును నిర్వహించే బాధ్యతతీసుకొని, ఫ్రెంచికంపెనీచేత ఒడంబడిక షరతులను గౌరవించేలా చేసియుంటే, ఎంతో ధనమూ మిగిలేది. అప్పులరూపంలో ప్రయివేట్ కంపెనీల కింత సొమ్ము యివ్వవలసిన అవసరమూ ఉండేదికాదు.

ఇప్పుడైనా భారత ప్రభుత్వం హిందూస్థాన్ షిప్‌యార్డును సక్రమంగా నిర్వహించడానికి తగుచర్యలు తీసుకోవలసియుంది.

భారతీయ వార్తా పత్రికల ప్రదర్శనం

బీహార్‌లో వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు

చైబాసా, మార్చి 5

అఖిలభారత వార్తా పత్రికల ప్రదర్శనం సింగ్‌భూమ్ జిల్లా చైబాసా (బీహారు)లో 1956 ఏప్రిల్ 14వ తేదీన ఏర్పాటుచేయబడింది. పత్రికా ప్రకాశకులు తమతో సహకరించాలని ప్రదర్శన నిర్వాహకవర్గం తరఫున శ్రీ జయదేవ్ దత్తు కోరుతున్నారు.

ప్రకాశకులు మామూలు సంచికలు రెండు, ప్రత్యేక సంచికవుంటే ఒకటి మార్చి 15వ తేదీలోగా పంపించవలసి వుంటుంది. వాటితోబాటు పత్రిక పేరు, ప్రకాశనస్థలం, జిల్లా, రాష్ట్రం, పేర్కొంటూ పత్రిక ఎన్నిరోజులకు ఒకసారి నడుస్తుందో, ఆ విషయం కూడ తెలియజేయాలి. పత్రిక భాష, వెల, చందా, రాష్ట్రాలవారీగా సర్క్యులేషన్, పత్రిక మొదలు పెట్టిన తేదీ, క్లుప్తంగా పత్రిక చరిత్ర, పత్రిక ప్రత్యేకత వివరంగా వ్రాసిపంపాలి

కమ్యూనిస్టుపార్టీ నిధికి రైతు-కూలీల తోడ్పాటు

★★

గ్రామగ్రామాన విరాళాలు, వాగ్దానాలు

గన్నవరం, మార్చి 5

కమ్యూనిస్టుపార్టీనిధికి విరాళాలిచ్చి తోడ్పడవలసిందిగా రాష్ట్ర కమిటీ యిచ్చిన పిలుపునందుకొని కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా అగినపర్రు, మామిళ్ళపల్లి గ్రామాల ప్రజలు చేసిన వాగ్దానాలు రు 2025లలో రు1368 లు వసూలయ్యాయి.

తాలూకా కమిటీ కార్యదర్శి కా॥ త్రి, కమిటీ సభ్యురాలు శ్రీమతి ద్రోణవల్లి అనసూయగార్లు స్థానికకార్యకర్తలతో పై గ్రామాలలో ఇంటింటికీ పార్టీనిధి వసూళ్ళకు పూనుకున్నారు.

ఫలితంగా అగినపర్రు గ్రామంలో రు 967/ వాగ్దానాలురాగా అందులో రు 512 లు వసూలు అయ్యాయి. మామిళ్ళపల్లి గ్రామములో రు 1058/ లు వాగ్దానాలు రాగా దానిలో రు 856/ లు వసూలయ్యాయి.

ఈ సందర్భంలో ఈ నెల 3వ తేదీ రాత్రి అగినపర్రు గ్రామంలో బహిరంగసభ యేర్పాటుచేయబడింది. సభకు శ్రీమతి ద్రోణవల్లి అనసూయగారు అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని, ఆశయాలను వివరిస్తు రాష్ట్రకమిటీ సభ్యులు శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు ఉపన్యసించారు.

అనంతరం మామిళ్ళపల్లి ప్రజల తరఫున శ్రీ యనమదల వెంకటేశ్వరరావుగారు, ఆ గ్రామంలో వసూలైన మొత్తం రు 856 లు, అగినపర్రు గ్రామ ప్రజల తరఫున శ్రీ యలమంచిలి గోపాలకృష్ణయ్యగారు అక్కడ వసూలైన రు 512 ల నిధిని శ్రీ కొండపల్లి సీతారామయ్యగారికి సమర్పించారు.

జిల్లాకమిటీతరఫున నిధిని స్వీకరిస్తూ శ్రీ సీతారామయ్యగారు విరాళాలిచ్చి పార్టీకి తోడ్పడిన దాతలకు, [illegible] కార్యకర్తలకు ధన్యవాదాలు అర్పించారు.

సభానంతరం కృష్ణాజిల్లాదళంవారు 'రుద్రమదేవి' బుర్రకథ చెప్పారు.

తణుకు తాలూకా గ్రామాలలో

కమ్యూనిస్టుపార్టీనిధికి విరాళాలిచ్చి తోడ్పడవలసిందిగా రాష్ట్ర కమిటీ యిచ్చిన పిలుపు నందుకుని పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా గ్రామాలలో రైతుకూలీలు తమ శక్తికొలది పార్టీనిధికి విరాళాలిస్తున్నారు. తూర్పు విప్పర్రులో రు 389/ లు నగదు రూపంలోనూ, రు 296/ లు వాగ్దానాలు వచ్చాయి. మల్లేశ్వరం గ్రామంలో రు 456 లు నగదుగాను, రు 145/ లు వాగ్దానాలుగాను వచ్చాయి. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి నిధి సేకరించాలని నిర్ణయం తీసుకున్నారు.

తాడేపల్లిగూడెం తాలూకాలో

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా గ్రామాలలో పార్టీ నిధి సేకరణకు కార్యకర్తలు ఉత్సాహంగా తిరుగుతున్నారు. దండగర్ర గ్రామంలో రు 249 7 6లు నగదు రూపంలో వసూలుకాగా, రు 69/ లు వాగ్దానాలు వచ్చాయి. యాగర్లపల్లి గ్రామంలో రు 29/ లు నగదు రూపంలోనూ, రు 40/ లు వాగ్దానాలు వచ్చాయి.

తిరువూరు

తిరువూరు, మార్చి 5

కృష్ణాజిల్లా విస్సన్నపేటలో శ్రీ రాగి బ్రహ్మానందం, ధనలక్ష్మిగార్లు తమ వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీనిధికి రు 30/ లు విరాళం యిచ్చారు. శ్రీ రామాచారిగారు రు 2/ లు యిచ్చారు.

మశూచికంవల్ల ముగ్గురి మరణం

దోనేపూడి, మార్చి 2

తెనాలితాలూకా దోనేపూడిలో మశూచికంవల్ల ఇప్పటివరకు ముగ్గురు మరణించారు.

ఆరోగ్యశాఖాధికారులు ఇంటింటికి తిరిగి 98 మంది పసిపిల్లలకు, 1917 మంది పెద్దవారికి టీకాలు వేశారు.

రాష్ట్రాలపునర్నిర్మాణబిల్లు ఇంకా ఆంధ్ర ప్రభుత్వానికి అందలేదని శాసనసభలో శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు

'విశాలాంధ్ర' పత్రికకు పెండ్లి కానుక

ఖమ్మం, మార్చి 3

కొండా బ్రహ్మం, సింగు సక్కుబాయిగార్లు తమ వివాహ సందర్భంలో 'విశాలాంధ్ర' పత్రికకు రు 5/ లు కానుకగా సమర్పించారు.

మొన్న ఖమ్మంలో సాంఘిక పద్ధతిన జరిగిన వీరి వివాహానికి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండూరు నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. ప్రముఖుల ప్రసంగాల అనంతరం అధ్యక్షులవారు వధూవరులకు లెనిన్, స్టాలిన్ ఫొటోలను, రెండుఎర్రజెండాలను బహూకరించారు.

కల్తీ కాఫీ పొడిని కనిపెట్టే విధానం

బెంగుళూరు, మార్చి 6

కాఫీపొడిలో కల్తీని కనిపెట్టే పద్ధతిని కేంద్ర ఆహార పరిశోధన సంస్థవారు కనిపెట్టారు.

సాధారణంగా కాఫీ పొడిలో చింతగింజల పొడి, ఈతగింజల పొడి కలుపుతూ వుంటారు.

కల్తీని కనిపెట్టే ఈ కొత్తపద్ధతి చాలాసులభం. డికాషన్ తీసిన తర్వాత మిగిలిపోయిన కాఫీపొడి చిటికెడు తీసికొని ఒక కాగితంమీద చల్లాలి. తర్వాత బట్టలసోడా నీటి చుక్కలు ఒకటి రెండు ఆ పొడి మీద వేయాలి. అప్పుడు అసలైన కాఫీరేణువులు రంగుమారవు. కాని కల్తీ పదార్థం రేణువులు గులాబీ రంగులోకి మారిపోతాయి. అలా రంగు మారిన రేణువులను బట్టి అందులో కల్తీ ఏపాళంలో వుందో కూడా తెలుసుకొన వచ్చును.

సంస్కృత విద్యల భవితవ్యం

పార్లమెంటులో వెల్లడైన కొన్ని విషయాలు

న్యూఢిల్లీ, మార్చి 7

దేశంలో సంస్కృతవిద్యల భవిష్యత్తును గురించి పరిశీలించేందుకు భారతప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించాలని ఆలోచించుచున్నదని నేడు ప్రజాసభలో విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ కె యల్ శ్రీమాలి తెలిపారు.

రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో మిగులుగా వున్న వుద్యోగులకు వీలైతే తమతమ డిపార్టుమెంటులలో ఉద్యోగాలను చూపెట్టవలసిందిగా భారత ప్రభుత్వ కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ సూచన చేసింది.

కార్వే కమిటీ ప్రతిపాదించిన సూత్రాలను ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది. అయితే, ఆకమిటీ చేసిన సిఫార్సులపై ఇంతవరకూ ఎలాంటి తుదినిర్ణయం తీసుకోలేదు.

ఆంధ్రదేశ నావికా సంఘ కార్యాలయం

విజయవాడ, మార్చి 7

ఆంధ్రదేశ నావికాసంఘం ఆఫీసు ఈనెల 5వ తేదీన విజయవాడలో తెరువబడింది. ఈదిగువ అడ్రసులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలసి వుంటుంది.

ఆంధ్రదేశ నావికాసంఘం ఆఫీసు,
సంజీవనీ ప్రెస్, గవర్నరుపేట,
బకింగ్‌హాం పేట పోస్టు, విజయవాడ 2

కర్నూలులో సబ్‌కోర్టుకు శాశ్వత భవనాలు నిర్మించే సమస్య, రాష్ట్రాల పునర్నిర్మాణంద్రుష్ట్యా వాయిదా పడిందని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు

◆ ◆ ◆

డాక్టర్ బి సి రాయ్ హిట్లరులాగ ప్రవర్తిస్తున్నారని బెంగాలు శాసనసభ్యుడు శ్రీ నిర్మల భట్టాచార్య శాసనసభలో విమర్శించారు

కెయిరోలో అరబ్బు రాజ్యాధిపతుల సమాలోచనలు

కెయిరో, మార్చి 6

ఈజిప్టు, సిరియా, సౌదీ అరేబియా రాజ్యాధిపతులు నేడిక్కడ సమాలోచనలు ప్రారంభించారు. పడమటి ఆసియా పరిస్థితులను గురించి, ముఖ్యంగా బ్రిటిష్ సేనాని గ్లబ్‌ని జోర్డాన్ రాజు బర్తరఫ్ చేయడంవల్ల ఏర్పడిన నూతన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ సమాలోచనలు సాగించారు.

ఈజిప్ట్ ప్రధాని నాజర్, సిరియా అధ్యక్షుడు షుక్రిఅల్ కువాట్లీ, సౌదీ అరేబియా రాజు ఈ సమాలోచనలు సాగిస్తున్నారు.

జోర్డాన్‌కి ఇవ్వవలసిన ఆర్థిక సహాయం గురించి వివరాలను నిర్ణయిస్తారని అనుకుంటున్నారు. అంతేకాకుండా జోర్డాన్‌పై శత్రుదాడి జరుగుతే తమ మూడు దేశాలూ జోర్డానుకి సహాయం చేస్తామనే హామీనికూడా వీరు ప్రకటిస్తారని అనుకుంటున్నారు.

వివరాలన్నీ నిర్ణయం కాగానే ఈ సమాలోచనలకు జోర్డాన్ రాజు హుస్సేన్‌ని ఆహ్వానిస్తారని అనుకుంటున్నారు.

ఆయుర్వేద నిపుణుని నివేదిక

వెంటనే అమలు పరచాలని

గంపలగూడెం వైద్యసభ విజ్ఞప్తి

గంపలగూడెం, మార్చి 5

ఆయుర్వేద నిపుణులు శ్రీ లక్ష్మీపతి నివేదికను కాలవిలంబన లేకుండా అమలు జరపాలని కోరుతూ కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఆయుర్వేద మండలి ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన సభలో తీర్మానించారు. ఆంధ్ర ఆయుర్వేద మండలి కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్‌గారు సభకు అధ్యక్షత వహించారు.

ఈ సభకు నలభైముగ్గురు ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ అవనిగడ్డ నాగభూషణంగారు ప్రారంభోత్సవం జరిపారు. [illegible] ప్రారంభించారు. [illegible] మార్పులను ఆయుర్వేద వైద్య అభివృద్ధిని [illegible] మాట్లాడారు.

శ్రీ కె రంగాచార్యులుగారు అధ్యక్షులుగా, శ్రీ ఎన్ బాబూసాహెబ్‌గారు కార్యదర్శిగా, మరో తొమ్మిదిమందితో తాలూకా కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు.

మద్రాసు సెంట్రల్‌బోర్డు ఎన్నికలలో 'బి' క్లాసు వైద్యులకు గల ప్రాతినిధ్యాన్ని తొలగించినందుకు బోర్డు చర్యను సభవారు గర్హించారు. 'బి' క్లాసు వైద్యులకు ఎన్నికల రూపేణా ప్రాతినిధ్యం యివ్వాలని తీర్మానించారు.

నాటకాలు, బుర్రకథలపై ఆంక్షలు

విధించరాదని యార్లగడ్డ మహిళల విజ్ఞప్తి

యార్లగడ్డ, మార్చి 7

కృష్ణాజిల్లా యార్లగడ్డలో పైనంపాటి సావిత్రమ్మగారి అధ్యక్షతన మొన్నటిరోజున 25 మంది స్త్రీలు సమావేశమై నాటకాల, బుర్రకథలపై ఆంక్షలు విధించరాదని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మరో తీర్మానం ద్వారా వరకట్న నిషేధబిల్లులో శ్రీ ధనం క్రింద ఇచ్చే ద్రవ్యాన్ని కట్నంగా పరిగణించకుండాఉండే మినహాయింపు క్లాజును చేర్చాలని కోరారు.

మోరి ప్రజానాట్యమండలి విజ్ఞప్తి

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా మోరి గ్రామ ప్రజానాట్యమండలి ఈ నెల 1వ తేదీన శ్రీ చింతా పార్వతీశంగారి అధ్యక్షతను సమావేశమై నాటకాలపై ఆంక్షలు విధించబూనుకొన్న ఆంధ్ర ప్రభుత్వ చర్యను ఖండిస్తూ తీర్మానించింది.

నిడదవోలులో బళ్ల శ్రామికసంఘం ఏర్పాటు

నిడదవోలు, మార్చి 5

నిడదవోలు జట్కా, ఒంటెద్దు బళ్ళవారు నిన్నటిరోజు సమావేశమై, శ్రీ చెల్లారి గురులింగేశ్వరగారు అధ్యక్షులుగా బళ్ళ శ్రామిక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులు ఆచార్య నరేంద్రదేవ మృతికి చింతిస్తూ సానుభూతి తీర్మానం చేశారు.

బస్సు యజమాని పేరాశ

పెన్న నదివొడ్డున వున్న పేదలను లేవగొట్టి స్థలం కాజేయ యత్నం

నెల్లూరు, మార్చి 7

నెల్లూరు కామాక్షి నగరంలో పెన్నా నది కట్టఒడ్డున షుమారు 18, 20 సంవత్సరముల నుండి కొందరు బీద హరిజనులు తదితరులు యిండ్లు కట్టుకుని కాపురముంటున్నారు.

ఈ యిండ్ల ప్రక్కనే కాపురముంటున్న ఒక బస్సు ఓనరు శ్రీ టి సుబ్బరామిరెడ్డిగారు గవర్నమెంటు స్థలంలో కాపురముంటున్న యీ నిరుపేదల యిండ్లకు దోవలేకుండా చేయాలని తన స్థలం కాంపౌండుకూడ గోడ కడ్తూ, వారినక్కడనుండి లేవదీయ ప్రయత్నిస్తున్నాడు.

దీనిపై ఆ పేదలంతా గ్రామ మునసబుకు తెలియజేసుకొని తమకు న్యాయం కలుగ చేయాలని కోరారు.

రేడియో

మార్చి 10 శని॥

విజయవాడ (357 1 మీటర్లలో) ఉదయం

6-50 స్వాగతము,
6-55 ప్రసారవిశేషాలు,
7-0 (తె వా),
7-15 ఉదయగానం,
8 0 (ఆం వా);
1-0 మద్రాసు వలె,
1-30 గీతావళి,
1-40 హిందీలోవార్తలు
1-50 (తె వా),
4-0 వనితావాణి,
5 30 సీ కె సరోజ,
6-0 ఉభయకుశలోపరి
6-15 (ప్రాం వా),
6-25 స్థానిక ప్రకటనలు,
6 30 గ్రామస్థులకు,
7 0 (తె వా),
7-15 మహాశివరాత్రి (కాళహస్తి మహాత్మ్యం) కావ్యపఠనం,
7 30 కల్పలత,
8 0 శివసంకీర్తనం,
8-30 రేడియో న్యూస్ రీల్;
8-40 సీ కె సరోజ,
9-0 (ఆం వా),
9 15 ప్రసంగం(ఆంగ్లం)
9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం,
10-0 సమాప్తి

మద్రాసు బి (211 3 మీటర్లలో) ఉదయం

6-50 స్వాగతము,
7-0 (తె వా);
7 15 ఉదయగానము,
7 30 బాలానందం
8 0 (ఆం వా),
1-0 గీతమాలిక,
1 30 (ఆం వా),
1 40 గీతమాలిక;
1 50 (తె వా),
2-0 వీణ,
5-30 వయొలిన్,
6 0 (ఆం వా),
6-15 (ప్రా వా),
6 25 లలితగీతము,
6-30 గ్రామస్థులకు,
7 0 (తె వా);
7 15 మహాశివరాత్రి కావ్యపఠనం,
7-30 తిరుపలకంరర్ సంగీతనాటిక,
8 30 రేడియో న్యూస్ రీల్,
8 40 ఉద్యోగం, భద్రత బోనసులు, ప్రావిడెంటుఫండ్లు (ప్రసంగం)
8 55 విరామసంగీతం,
9-0 (ఆం వా),
9 15 విజయవాడవలె
9 30 గోటువాద్యం,
10 15 గానలహరి,
10 30 సమాప్తి

హైద్రాబాద్ (411 0 మీటర్లలో) ఉదయం

6-50 సుప్రభాత్,
6 55 కార్యక్రమవివరణ
7-0 (తె వా),
7-15 ఉదయగానం,
7 45 (క వా),
8-0 (ఆ వా);
8 15 (హిం వా),
8 30 భజన్,
8 45 గీత్, ఘజల్,
12 30 శాస్త్రీయసంగీత్
12-50 (ఉ వా),
1 0 సంకీర్తనం,
1-30 వేణువు
1 50 (తె వా),
5 30 గీతావళి,
5 45 తాళవాద్యం,
6 0 క కార్యక్రమం,
6 30 దేవరనామలు
6 40 స్థానిక ప్రకటనలు,
6 45 గీతావళి,
7 0 (తె వా),
7 15 శివతాండవం నాటిక,
7 45 భజన్,
8 0 ప్రసంగం (ఆంగ్లం)
8 15 భజన్
8 30 గీత్,
8 45 ఘజల్
9 0 (ఆం వా),
9-15 (ఉ వా),
9 30 శాస్త్రీయసంగీత్,
10 30 సమాప్తి

రైల్వే పుస్తకశాలల్లో కామశాస్త్ర గ్రంథాల అమ్మకంపై నిషేధం

న్యూఢిల్లీ, మార్చి 7

రైల్వే పుస్తకశాలల్లో కామశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలను అమ్మరాదని నిషేధిస్తూ రైల్వే మంత్రిత్వశాఖ ఆర్డర్లను జారీ చేసిందని నేడు రైల్వేమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి ప్రజాసభలో తెలియజేశారు.

ఈ నిషేధం స్త్రీ పురుష వ్యవహారాలపై శాస్త్రీయ గ్రంథాలకు కూడా వర్తిస్తుందని ఆయన సభ్యులు నవ్వుతుండగా తెలియజేశారు.

ఈసమస్యపై శ్రీ శాస్త్రి ఇంకా యిలాచెప్పారు:

ఈ పుస్తకాలు రైల్వే పుస్తకశాలల్లో లేకుండా చేయడానికి ఇంతవరకూ మేము పెద్దగా ఏమీ చేయలేకపోయాం. ఇకనుండి ప్రతిరైల్వేపైనా ఒక్కస్థాయి సంఘాన్ని నియమించాలని అనుకొంటున్నాం. ఈ సంఘంలో రైల్వే వినియోగదార్ల సలహాసంఘంలోని ఒకరిద్దరు అనధికారులు, రిటైరయిన ఒకరిద్దరు విద్యావంతులనుకూడా నియమించుతాం. వీరు అప్పుడప్పుడు పుస్తకశాలలకు వెళ్ళి ప్రభుత్వ ఆర్డర్లు సరిగా అమలు జరుగుతున్నదీ, లేనిదీ పరీక్ష చేస్తారు.

భద్రాచలం

తూర్పుగోదావరిజిల్లా భద్రాచలం కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన యీ నెల 5వ తేదీన జరిగిన బహిరంగసభకు శ్రీ బి యస్ రామయ్యగారు అధ్యక్షత వహించారు. వెనుకబడిన ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడేవిధంగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మార్చాలని కోరుతూ శ్రీ కె యస్ కృష్ణగారు సభలో మాట్లాడారు. అనంతరం కళాప్రదర్శనలపై ఎట్టి నిషేధాలు విధించరాదనీ, పంచాయితీల ఎన్నికలు రహస్యపద్ధతిని జరపాలనీ కోరుతూ తీర్మానాలు చేసారు. మహబూబ్ దళంవారు బుర్రకథ చెప్పారు.

బీహారు బెంగాలు విలీనకరణ సమస్యపై రౌండుటేబిల్ సమావేశం జరపాలన్న ప్రతిపాదన ఎక్కడనుంచీ రాలేదని బీహారు ముఖ్యమంత్రి అంటున్నారు

'పెద్దాపురంలో కొత్త పన్నుల వసూళ్ళు తగదు'

జిల్లా మునసబుకోర్టు ఉత్తరువు

పెద్దాపురం, మార్చి 5

పెద్దాపురంలో మునిసిపాలిటీలో పాత పన్నులేకాని కొత్త పన్నులు వసూలుచేయరాదని, పన్ను చెల్లింపుదార్ల సంఘం వేసిన దావాపై జిల్లా మునసబు తాత్కాలికంగా ఉత్తరువు ఇచ్చారు.

అందుపై పెద్దాపురం నుండి జిల్లాలో ఇంకొక కోర్టుకు ఈ దావాను బదిలీ చేసే నిమిత్తం అనుమతి ఇప్పించవలసిందిగా మునిసిపల్ చైర్మన్ పార్టీవారు జిల్లాజడ్జికోర్టులో పిటీషన్ పెట్టారు. పెద్దాపురంలోనే ఈదావా విచారణజరగాలని చెబుతూ జిల్లాజడ్జి ఆ పిటీషన్‌ను కొట్టివేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మునిసిపల్ సమావేశం జరిగింది. మునిసిపల్ చైర్మన్ కాస్టింగ్ ఓటుతో, హైకోర్టులో దావా అప్పీలు చేయాలని తీర్మానించారు.

అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలో చదివే మద్రాసు విద్యార్థులకు మద్రాసు యూనివర్సిటీ డిగ్రీలు ఇవ్వాలని ఆ రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది

ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్, కర్నూలు

టెండరు నోటీసు

ఆంధ్రస్టేట్ ప్రభుత్వమునకు నిర్ణీత ఫారములను ముద్రించి సప్లయి చేయుటకు ప్రముఖముద్రణాలయముల నుండి సీల్డు టెండర్లు డూప్లికేటులో యీ క్రింది వారిచే కోరబడుచున్నవి. 'నిర్ణీత ఫారములను ముద్రించుటకు టెండర్లు' అని హెడ్డింగ్‌లో, [illegible] ఎర్నస్టు డిపాజిట్ క్రింద రు 300 లలో [illegible] గ తేదీలలోగా యీ [illegible] కందునట్లు రిజిస్టర్డు పోస్టు వలెను. ఈ క్రిందివారి రు 5/ లు (తిరిగి ఇవ్వబడదు) టెండరు ఫారము, షరతులు పొందవచ్చును.

—సూపరింటెండెంటు

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు యీ క్రింది పనుల నిమిత్తం 15-3-56 సా॥ గం॥ 4 ల లోగాగాని, అంతకు ముందుగాగాని యీ క్రింది వారికి అందునట్లు కోరబడుచున్నవి. అదే రోజు సా॥ గం॥ 4-30 లకు మునిసిపల్ ఆఫీసులో క్రిందివారిచే టెండర్లు తెరువబడును. టెండరును ఆమోదించుటకు, లేక ఏ టెండరునుగాని, లేక అన్నింటినిగాని కారణం తెలియజేయకనే నిరాకరించు అధికారం మున్సిపల్ కౌన్సిలుకు కలదు. టెండరు ఫారం రుసుం చెల్లించిన రశీదుగాని, చలానాగాని పంపి 14-3-56 సా॥ 4 గంటలలోగా టెండరు ఫారములను పొందవచ్చును. మునిసిపల్ ఇంజనీరు ఆఫీసు పనిచేయు గంటలలో ఎప్పుడైనా కాంట్రాక్టు కాగితములను చూడవచ్చును.

వ నెం	పని పేరు	ఎస్టిమేట్ విలువ	టెండరు డిపాజిట్	తర్వాత డిపాజిట్	టెండరు ఫారంఖరీదు
1	ఉప్పరవాగువద్ద బూస్టర్ పంపింగ్ స్టేషనును నిర్మించుట	రు 2,700	రు 135	—	రు 2-0-6
2	వాటర్ వర్క్సులో స్విచ్ బోర్డు రూమును నిర్మించుట	రు 12,000	రు 300	రు 300	రు 5 1 6
3	పట్టణమంతా టాప్ ఫౌంటేషన్స్‌ను రిపేరు చేయుట	రు 10,500	రు 263	రు 263	రు 5-1-6
4	మల్లికార్జున పేటలో రేడియో, లైబ్రరీ రూములను నిర్మించుట	రు 15,500	రు 388	రు 388	రు 5-1 6

మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ, 7 3 1956

కమీషనర్

ప్రవాహం
(గీతాలు)
రచన మలిరెడ్డి వెంకటరంగారెడ్డి
పేజీలు 44 వెల 0—5—0
(పోస్టేజి అదనం)
ప్రచురణ
విశాలాంధ్ర ప్రచురణాలయం
బకింగ్‌హాంపేట పోస్టు విజయవాడ-2

నిరాయుధీకరణకై తిరిగి కృషిచేయాలని సూచన

బుల్గానిన్‌కి ఐసెన్‌హోవర్ లేఖ

వాషింగ్టన్, మార్చి 6

నిరాయుధీకరణ కోరుతూ, అణుయుద్ధ ప్రమాదాన్ని ఖాయిదాలో పెట్టేందుకూ తిరిగి కృషి ప్రారంభించాలని ప్రతిపాదిస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ సోవియట్ ప్రధాని బుల్గానిన్‌కి ఒక జాబు రాశారు

జెనీవాలో 1955 జూలైలో నాలుగు అగ్రరాజ్యాధిపతులూ కలిసి జరిపిన చర్చల ప్రాతిపదికపై "అందరికీ అంగీకార యోగ్యమయిన నిరాయుధీకరణ పథకాన్ని రూపొందించడం గురించి సోవియట్ ప్రధాని బుల్గానిన్ సెప్టెంబరు 19న ఐసెన్‌హోవరుకి ప్రత్యేకంగా ఒక జాబు రాశారు

ఆ తరువాత మొన్న ఫిబ్రవరి మొదటి తేదీన ఐసెన్‌హోవరుకి వ్యక్తిగతంగా మరొక జాబు రాస్తూ అమెరికా, సోవియట్ దేశాలు రెండూ ఒక మిత్రత్వ ఒడంబడికను చేసుకోవాలని బుల్గానిన్ సూచించారు

బుల్గానిన్ రాసిన ఈ రెండు జాబులకూ జవాబుగానే ఐసెన్‌హోవర్ [illegible] జాబు రాశారని అనుకుంటు[illegible]రు మార్చి మొదటి తేదీని రాసిన జాబును అధికారరీత్యా నేడు ప్రకటించారు

[illegible]వియట్, అమెరికా మిత్రత్వ [illegible]బడికను గురించిన ప్రతిపాదనకు [illegible]హోవర్ తన జాబులో [illegible] ఏమీ బదులు చెప్పలేదు

[illegible]దివరకొకసారి సోవియట్ [illegible]టి ప్రతిపాదన చేసిందనీ, దానిని [illegible]స్తూ జనవరి 28వ తేదీన తాను [illegible]శాననీ మాత్రం ఐసెన్ [illegible] ఈ లేఖలో పేర్కొన్నారు

[illegible]వర్ తన జాబులో [illegible] రాశారు

[illegible]ద్దరిమధ్య బాధకరమైన [illegible] నేరవయినా చేయడానికి [illegible] అనే దృష్టితో - నేను [illegible]శీలిస్తూనే ఉంటాన[illegible] [illegible]ను మీరు మరల [illegible]"

[illegible] సోవియట్, అమెరికా దేశాలు [illegible] దానిలోని సైనిక కేంద్రాల నొకటి [illegible]విమానంలోంచి పరిశీలించే అవకాశాలు కలిగించాలని జెనీవాలో జరిగిన అగ్రరాజ్యాధిపతుల సమావేశంలో తాను చేసిన ప్రతిపాదనను ఐసెన్‌హోవర్ ఈ జాబులో తిరిగి పేర్కొన్నారు

'భూమిమీద కూడా సైనిక స్థావరాల, సాయుధబలాల తనిఖీ దళాలను ఏర్పరచాలని మీరు చేసిన ప్రతిపాదనను, విమానాల్లోంచి పరిశీలించాలనే నా ప్రతిపాదనను కలిపి అమలు జరిపినట్లయితే నిజానికది సాయుధ బలాల తగ్గింపునకూ, అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గుదలకూ, సుస్థిరశాంతి సాధన అవకాశాల పెరుగుదలకూ దారి తీయగలదనే నేను విశ్వసిస్తున్నాను" అని ఐసెన్‌హోవర్ అన్నారు

ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు చాలరోజులుసాగగలవని బుల్గానిన్

మాస్కో, మార్చి 6

"ఈ జాబు శ్రద్ధతో ఆలోచించతగింది - మంచి జాబు కూడా" అని సోవియట్ ప్రధాని బుల్గానిన్, ఐసెన్‌హోవర్ తనకు రాసిన జాబును గురించి నేడు వ్యాఖ్యానించారు

ప్రస్తుతం మాస్కోలో ఉన్న డెన్మార్కు ప్రధాని హాన్సెన్ గౌరవార్థం క్రెమ్లిన్‌లో జరిగిన ఒక విందులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బుల్గానిన్ ఇంకా ఇలా అన్నారు

'ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంకా చాలకాలం సాగగలవనే నేను ఆశిస్తున్నాను ఈ జాబుకి సాధ్యమయినంత త్వరలో జవాబు రాయగలనని అనుకుంటున్నాను అయితే నాకది నిన్ననే చేరింది దానిని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది''

"అమెరికా వెళ్ళడానికి మీరు ఇష్టపడతారా?" అని ఒక విలేఖరి బుల్గానిన్‌ను అడిగాడు

అలా వెళ్ళడానికి తాను సంతోషంలో ఇష్టపడతాననీ, 'కాని, అక్కడికి వెళ్ళే సోవియట్ పౌరుల దరూ వేలిముద్రలు వేయాలని వారు కోరేంతకాలమూ వెళ్ళడం సాధ్యపడదని బుల్గానిన్ నవ్వుతూ జవాబు చెప్పారు (అమెరికా వెళ్ళే విదేశీయాత్రీకులందరూ కష్టమ్సు కార్యాలయాల్లో వేలిముద్రలు ఇవ్వాలనే నిబంధన అమెరికాలో అమలు జరుగుతూంది—సం)

ఐసెన్‌హోవర్ లేఖను నిన్న బుల్గానిన్‌కి అందజేసిన అమెరికా రాయబారి ఛార్లెస్ బొహ్లెన్ కూడా యీ విందులో పాల్గొన్నారు

మాస్కో వ్యాఖ్యకు ఐసెన్‌హోవర్ సంతృప్తి

వాషింగ్టన్, మార్చి 7

ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించేట్టు కనబడే ఏట్టి ప్రతిపాదన మాస్కో నుంచి వచ్చినప్పటికీ, తాను తగుచర్య తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు పత్రికా విలేఖరుల గోష్టిలో చెప్పారు

సోవియట్ ప్రధాని బుల్గానిన్‌కి రాసిన లేఖపై వ్యాఖ్యానించమని విలేఖరులు కోరగా ఐసెన్‌హోవర్ పై విధంగా చెప్పారు తన లేఖపట్ల మాస్కోలో వెల్లడైన అభిప్రాయాలకు ఆయన సంతోషించినట్లు కనబడ్డారు తన లేఖపాఠం త్వరగా మాస్కోలో ప్రచురితమైందని, బుల్గానిన్ అభిప్రాయం కూడా అనుకూలంగా వున్నట్టుందని ఆయన అన్నారు

బుల్గానిన్ అమెరికా సందర్శనకు ఇపుడు సమయం అనుకూలంగా వున్నదా అని అడగ్గా, తానా విషయం ఆలోచించలేదన్నారు

డురాండ్ శ్రేణిని ఆఫ్ఘనిస్తాన్ అంగీకరించదు

ఆఫ్ఘన్ రాయబార కార్యాలయోద్యోగి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6

డురాండ్ శ్రేణి పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దునుగా ఆఫ్ఘనిస్తానం అంగీకరించదని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయోద్యోగి ఒకరు అన్నారు

భారతదేశ పటాన్ని తయారు చేసే కాలంలో అన్యాయమైన పరతులతో, అసందర్భ పరిస్థితులలో డురాండ్ శ్రేణిని ఆఫ్ఘనిస్తాన్ నెత్తిన రుద్దారని చరిత్ర చూస్తే తెలుస్తుందని ఆయన చెప్పారు

డురాండ్ శ్రేణికి తూర్పుగావున్న దేశం అంతా పాకిస్తాన్‌దేనని పార్లమెంటులో ఈడెన్ చేసిన ప్రకటనను ఖండిస్తూ ఆయన ఇంకా ఇల్లా అన్నారు

'కొండజాతులవారితో సహా సరిహద్దు ప్రాంత ప్రజలు తాము పాకిస్తాన్‌లోనే వుంటామని వోటు చేసినట్లు ఈడెన్ అన్నారు ఇంతవరకు [illegible] ఎన్నడూ తీసుకోలేదు తీసుకొన్న అభిప్రాయం భారతదేశంలో చేరుతారా, పాకిస్తాన్‌లో చేరుతారా అనే విషయం మీద మాత్రమే దానిని కూడ కొండజాతి ప్రజలు సగంమంది బహిష్కరించారు

"ఫక్తూనిస్తాన్ సమస్య ఆఫ్ఘనిస్తాన్‌కూ, పాకిస్తాన్‌కూ మధ్య వున్న పేచీగా బ్రిటిష్ ప్రధాని చిత్రిస్తున్నారు అది తప్పు ఫక్తూన్‌ల రాజకీయ వాంఛ ఐరాస ప్రణాళిక సిద్ధాంతాలు, అంతర్జాతీయంగా గుర్తించబడిన హక్కులు దానిని బలపరుస్తున్నాయి ఈ దశలో పాకిస్తాన్‌ను బ్రిటన్ బలపరుస్తూండడం పరిస్థితులను విషమింపచేస్తుంది"

దామవరము ఉలవపాళ్ళ

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దామవరము, ఉలవపాళ్ళ గ్రామాలలో ప్రజలు సాగించిన ఆందోళన ఫలితంగా ఇటీవల బ్రాంచి ఫీసులు యేర్పాటు చేశారు

తెలంగాణాతో సరిసమానమైన వ్యవసాయ సంస్కరణలు

ఆంధ్రలోకూడా అమలు జరపాలని శాసనసభలో బస్వారెడ్డి శంకరయ్యగారి సూచన

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 7

విశాలాంధ్ర ఏర్పడనున్నది కనుక కనీసం తెలంగాణాలో అమలు జరిపినంత మేరకైనా వ్యవసాయ సంస్కరణలను ఆంధ్రలో అమలు జరపాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారు నేడు ఆంధ్ర శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగిస్తూ సూచించారు

ఆయనింకా ఇలా అన్నారు

'పంచాయితీ ఎన్నికలను నోటిమాట వోటుతో జరపడంవలన అశాంతి పెచ్చు పెరుగుతుందని కాంగ్రెసు సభ్యులు పలువురు చెప్పారు అందుచేత వారిమాటపైనైనా ఈ ప్రమాదం రాకుండా చేయండి

నెల్లూరుజిల్లాలో సుమారు 10 వేల పేదరైతు, వ్యవసాయకూలీ కుటుంబాలను భూములనుండి తొలగిస్తున్నారు వీరిని తొలగించకుండా ఆపు చేయండి వారికిపట్టాలివ్వండి పేదలు సాగుచేసిన ఆ భూములను రాజకీయ బాధితులకు యిస్తున్నారు ఇదిఅన్యాయంకాదా అని ప్రశ్నిస్తున్నాను

నెల్లూరులో ఉన్న ఆసుపత్రిలో 130 మంచాలు మాత్రమే ఉన్నాయి అక్కడ కనీసం 200 మంచాలైనా కావలసి వున్నాయి అన్నిచోట్ల లోకల్ ఫండ్ ఆస్పత్రులను ప్రభుత్వం వశం చేసుకొని నడిపించుతూంటే కోవూరులోని ఆస్పత్రిని లోకల్‌ఫండ్‌వారి కిచ్చారు

నెల్లూరులో స్కూలు ఫైనల్ పరీక్షా కేంద్రాలను మార్పుచేయాలని అంటున్నారు ఇందువలన అనేక యిబ్బందులు, చిక్కులు కలుగుతాయి అందుచేత ఆ ప్రయత్నం విరమించాలని కోరుతున్నాం

విశాలాంధ్ర ఏర్పడుతున్నది కర్నూలునుండి రాజధాని హైద్రాబాద్‌కు తరలిస్తారు ఈ ప్రయత్న[illegible] [illegible]నికి ఎప[illegible] [illegible] అందుచేత నాకరక [illegible]ర పనివారికి జీతాలు హెచ్చించాలి విశాలాంధ్ర ఏర్పడే ఆరునెలల వ్యవధిలోనైనా ప్రభుత్వ వ్యవహారాలన్నీ తెలుగులోనే జరపాలని కోరుతున్నాను"

తరువాత శ్రీ చెంగల్వరాయనాయుడు (కాం) మాట్లాడుతూ తిరుపతిలోగాని, కర్నూలులోగాని మెడికల్ కాలేజీ ఏర్పడుతుందని ఆశించామనీ, కానిగ్రాంటులో అందుకు ఏమి కేటాయించలేదని అన్నారు వ్యాపార పంటలకుకూడా ధరల స్థిరీకరణ కావాలి అమ్మకం పన్నుల వసూలుద్వారా ఎక్కువ రాబడి వచ్చేట్టు చేయాలి ప్రజలపై పన్నులను తగ్గించాలి అని అన్నారు

శ్రీమతి రుక్మిణీదేవి హరిజన సంక్షేమం నిమిత్తం గతసంవత్సరం కంటె ఈయేడు 15 లక్షలు తక్కువ కేటాయించారని, విద్యార్థులకిచ్చే సహాయాన్నికూడా తగ్గించారని అన్నారు

శ్రీ నంబూరు శ్రీనివాసరావు (కాం) మాట్లాడుతూ యీ బడ్జెట్ నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్టుగా ఉందన్నారు ఇటువంటి బడ్జెట్‌తోనే సోషలిస్టుసమాజం ఎట్లా నెలకొల్పుతారని అన్నారు

శ్రీ గోపాలకృష్ణగుప్త ప్రసంగించుతూ [illegible] ఇంతవరకు అరికట్టకపోవడం శోచనీయమని, ఇది చాలా అవమానకరమని అన్నారు

శ్రీ నాగయ్యగారు మాట్లాడుతూ పరాయి రాష్ట్రాల నుంచి వచ్చినవారికి కాంట్రాక్టు ఇతర కంపెనీలలో ఉద్యోగాలిస్తున్నారనీ, స్థానికంగా ఉండేవారిని తీసుకోవాలని అన్నారు

శ్రీ అనగాని భగవంతరావు మాట్లాడుతూ గ్రామోద్యోగులకు వారసత్వం రద్దుచేయాలని అన్నారు తలబరువు పరిపాలన విధానాన్ని రద్దు చేయాలని అన్నారు నీటి తీరువా మొదలైనవి విధించవచ్చుగాని అమ్మకంపన్ను మొదలైనవి ఖచ్చితంగా వసూలు చేయాలని అన్నారు

బడ్జెట్ డిమాండ్లపై చర్చ

ఆంధ్ర అసెంబ్లీ కార్యక్రమం

కర్నూలు, మార్చి 7

1956 - 57 ఆంధ్ర బడ్జెట్ డిమాండ్లపై వోటింగు మార్చి 12న ప్రారంభమై మార్చి 28న సమాప్తమవుతుంది 1955 - 56 సప్లిమెంటరీ ఆదాయవ్యయాల పట్టిక మార్చి 20న శాసనసభకు సమర్పించబడుతుంది

ఈ సందర్భంలో సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు

కాశ్మీర్‌పై ఆగ్నేయాసియా కూటమి అభిప్రాయం

—ఢిల్లీవర్గాల విస్మయం

కరాచీ, మార్చి 7

ఐరాస తీర్మానం ప్రకారం కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపి, భారత పాకిస్తాన్ తగాదాను సత్వరం పరిష్కరించవలసి వుందని ఆగ్నేయాసియా కూటమి కౌన్సిల్ అభిప్రాయపడినట్లు అధికారవర్గాలవారు నేడు తెలిపారు

పాకిస్తాన్ - ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య డూరాండ్ శ్రేణినే సరిహద్దుగా గుర్తించాలనికూడా కౌన్సిల్ అభిప్రాయ పడింది

ఢిల్లీ వర్గాల విస్మయం

న్యూఢిల్లీ, మార్చి 7

కాశ్మీర్ సమస్యపై ఆగ్నేయాసియా కూటమి కౌన్సిల్ అభిప్రాయం వెలిబుచ్చినందుకు ఢిల్లీ రాజకీయ వర్గాలవారు విస్మయం ప్రకటించారు అసలు పాకిస్తాన్ ఆగ్నేయాసియా కూటమిలో చేరడమే కాశ్మీర్ ప్లెబిసైట్ సమస్యలో తీవ్రమైన మార్పు తెచ్చిందనిఇండియాభావిస్తున్న తరుణంలో కూటమి కాశ్మీర్ సమస్యపై అభిప్రాయం ప్రకటించడం, భావ్యం కాదనీ, ఇక్కడి రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు

అధికార పూర్వకంగా వర్తమానం రానిదే వ్యాఖ్యానించబోమని ఢిల్లీ అధికారవర్గాల వారన్నారు అయితే ప్రత్యక్ష సంప్రదింపులద్వారాగాని ఐరాస తీర్మానం ప్రకారంగానీ, సమస్యను పరిష్కరించాలనడంలో కొత్త ఏమీలేదని వీరంటున్నారు కాగా, పాకిస్తాన్‌కు ఆగ్నేయాసియా కూటమి సైనికసహాయం చెయ్యడం వల్ల, కాశ్మీర్‌లో నిష్పక్షిక ప్లెబిసైట్ అవకాశాలు తగ్గిపోయాయన్న విషయాన్ని వారు గుర్తించడం లేదంటున్నారు

సోవియట్ నాయకుల ప్రకటనకు జవాబుగానే తాము ఆగ్నేయాసియా కూటమి మద్దతును సంపాదిస్తున్నామని పాకిస్తాన్ అనడం అర్థంలేని వాదన ఆగ్నేయాసియా కూటమి సభ్యులు కొందరికి బాగ్దాద్ సంధిలో, ఉత్తరఅట్లాంటిక్ సంధిలోపాత్రవుంది అందుచేత అలాంటి సంస్థ కాశ్మీర్ సమస్యను పరిశీలించడం, సమస్యా పరిష్కారాన్ని మరింత క్లిష్టతరం చేస్తుంది అని ఇక్కడి రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

దూరప్రాచ్య ఆర్థిక సమితి విద్యుచ్ఛక్తి ఉపసంఘం

చైనా ప్రాతినిధ్య సమస్యపై చర్చ

బెంగుళూరు, మార్చి 7

ఆసియా దూరప్రాచ్య ఆర్థికసమితి విద్యుచ్ఛక్తి ఉపసంఘం ఇక్కడ సమావేశమైనపుడు సోవియట్ ప్రతినిధి మిస్ యం చుప్రకోవ్ మాట్లాడుతూ, చైనా ప్రజా ప్రభుత్వ ప్రతినిధికి సమావేశంలో స్థానం లేనందుకు విచారం వెలిబుచ్చారు

చైనా మహాప్రజల తరఫున ప్రజా రిపబ్లిక్ ప్రతినిధి మాత్రం మాట్లాడగలడని, చాంగ్ ముఠా ప్రతినిధికి ఆ అర్హత లేదని చుప్రకోవ్ అన్నారు చైనాకు అపారమైన విద్యుచ్ఛక్తి వనరులున్నవని వాటిని ఉపయోగించడంలో గొప్ప అనుభవం సంపాదించిందని, అందుచేత, చైనా పాల్గొనడంవల్ల, విద్యుచ్ఛక్తి సమస్యలకు పరిష్కారం సాధించడం సులభ మవుతుందని ఆయన అన్నారు

చాంగ్ ముఠా ప్రతినిధి తా యూ లీ ఇందుకు ఆక్షేపిస్తూ, తానే చైనా ప్రతినిధి నన్నారు చైనా రిపబ్లిక్ 'కీలుబొమ్మ' ప్రభుత్వమన్నారు

భారత ప్రతినిధి శ్రీ యస్ యు కుమార్ మాట్లాడుతూ, చైనా ప్రజా రిపబ్లిక్‌కు ప్రాతినిధ్యం లేకపోవడ వల్ల, ఆసియా దూరప్రాచ్య ప్రాంతంలో మూడవవంతు ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు గ్రామాలకు విద్యుచ్ఛక్తి విస్తరింపచేయడానికి చైనా ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలుసుకోవాలని తమకు కుతూహలంగా వుందన్నారు అందుచేత చైనా ప్రతినిధి పాల్గొనడం అవసరమని తాము భావిస్తున్నామన్నారు

దీనిపై నిర్ణయం తీసుకోకుండానే అజెండాలో తర్వాత అంశాన్ని ఎత్తుకున్నారు

'సోవియట్‌పట్ల పశ్చిమ రాజ్యాలవైఖరి మారాలి'

—ఫ్రెంచి విదేశాంగమంత్రి సూచన

కరాచీ, మార్చి 7

కమ్యూనిజంపట్ల పాశ్చాత్య రాజ్యాలు తమవైఖరి పూర్తిగా మార్చుకోవాలని ఫ్రెంచి విదేశాంగ మంత్రి పినో నేడుసూచించారు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఇరవయ్యవ మహాసభ కార్యకలాపాలు క్రెమ్లిన్ విధానంలో ప్రాథమికమైన మార్పులను ద్యోతకం చేస్తున్నాయన్నారు

ఆగ్నేయాసియాకూటమి సమాచార శాఖకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ, సోవియట్ దురాక్రమణ విధాన యుగం గడిచిపోయింది వారిపుడు శాంతియుత సహజీవనంలోకి ప్రవేశించారు" అని అన్నారు

(పాశ్చాత్య రాజ్యాలు ఇటీవల సంవత్సరాలలో అవలంబించుతూ వచ్చిన విధానాలతో తాను పూర్తిగా భేదిస్తున్నానని ఇటీవలనే పీన్యూ పారిస్‌లో అన్నారు)

పాశ్చాత్య రాజ్యాల ముందు ఇప్పుడు రెండు పద్ధతులున్నాయి ఒకటి, ప్రస్తుతమున్న రెండు కూటములను శాశ్వతం చేయడం, రెండు, ప్రాచ్య పశ్చిమ దేశాలమధ్య వాణిజ్యాన్ని, ప్రజల రాకపోకలను వృద్ధి చేయడం మొదటి మార్గం తనకు సమ్మతంకాదని పినో అన్నారు

మైలవరం జాతీయ విస్తరణ పథకం

సబ్ కలెక్టర్ చే ప్రారంభోత్సవం

మైలవరం, మార్చి 6

కృష్ణాజిల్లా జాతీయ విస్తరణ పథకం మూడవబ్లాకు విజయవాడ సబ్‌కలెక్టర్ శ్రీ జి వి యస్ రామకృష్ణ మైలవరంలో నేడు ప్రారంభోత్సవం చేశారు మూడవ బ్లాక్‌లో 52 గ్రామాలు చేర్చారు వీటిని తొమ్మిది విభాగాలుగా విభజించారు

కృష్ణాజిల్లాలో నూజివీడు, తిరువూరులలో జాతీయ విస్తరణ పథకం ఒకటి రెండు బ్లాకులు యిదివరకే ప్రారంభించారు

మైలవరం బ్లాక్ ప్రారంభోత్సవానికి ముందు స్థానిక విద్యార్థులు, పెద్దలు, ఉద్యోగులు కలసి ఊరేగింపు జరిపారు శ్రీ జి వి రామకృష్ణ యీ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగించుతూ జాతీయ విస్తరణ పథకాలకు హృదయపూర్వకంగా తోడ్పడవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు విజయవాడ తాలూకా రైతుసంఘనాయకులు శ్రీ కె సూరారెడ్డి, ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త శ్రీ దశిక సూర్యప్రకాశరావు, తిరువూరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జి వి చలపతిరావు, శ్రీ డి మధుసూధనరావుగార్లు జాతీయ విస్తరణ పథకం ప్రాముఖ్యతను గూర్చి ప్రసంగించారు

ఒక వయోజన విద్యాకేంద్రానికి, స్త్రీ సంక్షేమ కేంద్రానికి, చర్మాకేంద్రానికి కూడ ఈ సందర్భంలో ప్రారంభోత్సవం జరిపారు వ్యవసాయ పరికరాలు, కోళ్ళ పెంపకం, పశుపోషణ, గ్రామ పారిశుధ్య పద్ధతులు తెలిపే ప్రదర్శనం యేర్పాటుచేశారు

తంతి తపాలా ఉద్యోగులకోర్కెలు

వచ్చేనెలలో కోర్కెల పత్రం తయారవుతుందని శ్రీ చటర్జీ వివరణ

విజయవాడ, మార్చి 7

దేశంలోని తంతి, తపాలాశాఖ ఉద్యోగుల జాతీయ సమాఖ్య కార్యవర్గం వచ్చే నెలలో సమావేశమై తంతి, తపాలా ఉద్యోగుల కోర్కెలకు సంబంధించిన పత్రాన్ని తయారుచేసి, ఆ తరువాత ప్రధాని నెహ్రూకు సమర్పిస్తుందని రైల్వే తపాలాశాఖ మూడవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ ఆర్ పి చటర్జీ తెలియజేశారు

శ్రీ చటర్జీ నిన్న యిక్కడ తంతి, తపాలా ఉద్యోగుల సమావేశంలో ప్రసంగించారు తంతి, తపాలా ఉద్యోగుల కోర్కెలకు సంబంధించిన చిత్తు ప్రణాళికలోని ముప్ఫయి అంశాలను వివరించారు ప్రభుత్వం తంతి, తపాలా శాఖ ఉద్యోగులకు కడుపుకొట్టి ప్రజలకు కొన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదనీ, ప్రజలకు ఉద్యోగుల కోర్కెలను వివరించి చెప్పినప్పుడు ఆ కోర్కెలెంత న్యాయమైనవో గుర్తించగలరని శ్రీ చటర్జీ చెప్పారు ప్రజలసానుభూతి సహకారాలు సాధించనిదే కోర్కెలు సాధించడం కష్టమని అన్నారు

యస్ ఆర్ ఆర్, సి వి ఆర్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీ యం రాఘవాచార్యులుగారు సభకు అధ్యక్షత వహించారు తంతి, తపాలా ఉద్యోగులు శిక్షణతో మెలగినప్పుడే కోర్కెలు సాధించుకోగలరని చెప్పారు

శ్రీ టి భావన్నారాయణగారి అభినందనలతో సభ ముగిసింది

* * *

బెంగుళూరులో యూనివర్సిటీ మెడికల్ స్కూలును రద్దు చేయాలని మైసూరు ప్రభుత్వం నిశ్చయించింది

బొంబాయి కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వైద్యా అరెస్టు

బొంబాయి, మార్చి 7

భారత కమ్యూనిస్టుపార్టీ బొంబాయి కమిటీ కార్యదర్శి శ్రీ పి బి వైద్యాను నేడు పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు చేశారు

ఆరు రాష్ట్రాల్లో రాజభాషగా హిందీ వాడకం

న్యూఢిల్లీ, మార్చి 7

అజ్మీర్, బీహార్, మధ్యభారత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ - ఈ ఆరు రాష్ట్రాల్లోనూ అధికార వ్యవహారాలన్నిటికీ హిందీ భాషనే వాడుతున్నారని నేడు ప్రజాసభలో దేశీయ వ్యవహారాలమంత్రి తెలియజేశారు మరికొన్ని రాష్ట్రాల్లో కూడా హిందీని తీర్మానాలకు, బిల్లులకు, చట్టాలకు, కోర్టు వ్యవహారాలకు వాడుతున్నారని తెలిపారు

* * *

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా తలమంచి గ్రామ బాలసంఘసభ్యులు యీ నెల 8వ తేదీన శ్రీ జొన్నా కోటయ్యగారి అధ్యక్షతన సమావేశమై త్వరలో తాలూకా బాలసంఘం యేర్పాటుచేయాలని నిర్ణయించారు 4వ తేదీన ఆటలపోటీలు, వైజ్ఞానిక కార్యకలాపాలు జరుపుకున్నారు

రైళ్ళలో రద్దీ తగ్గింపుకు రైల్వేబోర్డువారి పథకం

తయారైనదని ప్రజాసభలో రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7

రైళ్ళలో నేడున్న రద్దీని తగ్గించేందుకు రైల్వేబోర్డు వివరాలతో కూడిన ఒక పథకాన్ని తయారు చేసిందని నేడు రైల్వే మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి రైల్వే బడ్జెటుపై ప్రజాసభలో జరిగినచర్చకు సమాధానం చెపుతూ తెలియజేశారు

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ వచ్చే 12 మాసాల్లో మీటర్‌గేజ్ రైళ్లలో 500 పెట్టెలు 50 ఇంజన్లూ, బ్రాడ్‌గేజ్ రైళ్లలో 200 పెట్టెలు, 30 ఇంజన్లు అదనంగా ప్రవేశపెట్టబడతాయని తెలిపారు

ప్రస్తుత మూడోతరగతి ప్రయాణీకులు కొత్త స్కీము ప్రకారం రెండోతరగతి ప్రయాణీకులవుతారు వారికి అదనంగా కొన్ని సౌకర్యాలను సమకూర్చకపోతే తరగతి మార్చడంలో అర్థంలేదనీ, క్రమంగా సౌకర్యాలను కలుగజేస్తామని శ్రీ శాస్త్రి చెప్పారు

కొత్త స్కీములో రెండో తరగతి ప్రయాణీకులకు నిద్రపోవడానికి అవకాశాన్ని కల్పించడం తన ఉద్దేశ్యమని చెప్పారు అయితే ఇందుకు ప్రయాణీకులు మామూలు సర్‌చార్జీ చెల్లించవలసి వుంటుందన్నారు

రైల్వే బడ్జెట్‌పై నేడు తిరిగి ప్రజాసభలో చర్చకొనసాగినప్పుడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు ఫ్రాంక్ ఆంథోనీ మాట్లాడుతూ రవాణా సౌకర్యాల అవసరం ఎక్కువైన దృష్ట్యా ప్లానింగ్ కమిషన్ తన ద్వితీయ ప్రణాళికలో హెచ్చు మొత్తాన్ని కేటాయించి వుండవలసిందన్నారు రైల్వే పరిపాలనలో జరుగుతున్న అవకతవకలను ఆయన తీవ్రంగా విమర్శించారు

శ్రీ జె హెచ్ దేశపాండే (కాంగ్రెసు - బొంబాయి) మాట్లాడుతూ మూడోతరగతి ప్రయాణీకులు ఇంకా కొన్ని ఇబ్బందులు పడవలసి వస్తున్నప్పటికీ మొత్తంమీద రైల్వే వ్యవహారాలు బాగానే వున్నాయన్నారు రైల్వేల అభివృద్ధికి మరింత ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలని ప్లానింగ్ కమిషన్ వారికి సభవారు సిఫార్సు చేయాలన్నారు

రైల్వే ఉద్యోగుల పరిస్థితి

శ్రీ కె ఆనందన్ నంబియార్ (కాంగ్రెసు మద్రాసు) ప్రసంగిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించే ఈ సమయంలో రైల్వే కార్మికులు సంతృప్తి చెందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరంగలదని విజ్ఞప్తి చేశారు మొత్తం రైల్వేఉద్యోగులలో నూటికి 55 మందిగావున్న నాలుగో తరగతి ఉద్యోగుల జీతాలను పెంచాలని అర్థించారు

శ్రీ సి పి మాథ్యూ (కాంగ్రెసు కేరళ) మధుర- కొచ్చిన్‌ల మధ్య కొత్తరైల్వేలైను నిర్మించాలన్నారు

శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా (స్వతంత్ర యు పి) ప్రసంగిస్తూ రైల్వేలలో భోజన, ఫలహారాల సరఫరాను ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం బాగున్నదన్నారు రైల్వే ఉద్యోగులంతా ఐకమత్యంగా వుండటం అవసరమని ఉద్బోధించారు రైల్వే పనివారల సంఘాలతో వ్యవహరించేసందర్భంలో ప్రభుత్వం కొందరిపట్ల పక్షపాతంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా వుండాలన్నారు

శ్రీ సత్యేంద్ర నారాయణ సిన్హా (కాంగ్రెసు బీహార్) రైల్వేకు కేటాయించిన మొత్తంలో కోతకోసినందుకు ప్లానింగ్ కమిషన్‌ను విమర్శించారు

శ్రీ రామకిషన్ (కాంగ్రెసు - పెప్సు) ఒక మీటర్‌గేజ్ ఫ్యాక్టరీని అజ్మీర్‌లో స్థాపించాలన్నారు

శ్రీ వి యస్ మూర్తి (కాంగ్రెసు-ఆంధ్ర) ప్రస్తుతమున్న రైల్వే సంఘాలు ఐక్యంకాలేకపోతే వాటన్నింటినీ రద్దుచేసి ఒక కొత్త ఫెడరేషన్‌ను స్థాపించుకోవడం సముచితంగా వుండగలదని సూచించారు

ఆ తరువాత రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చర్చకు సమాధానం చెప్పారు

తాత్కాలిక ఉద్యోగులందరూ మూడేళ్ల సర్వీసును పూర్తిచేయగానే వారికి పూర్తి ప్రావిడెంటు ఫండ్ సౌకర్యాలను కలుగజేయడానికి నిర్ణయించామని కూడా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలిపారు ఒక సంవత్సరము సర్వీసు పూర్తి అయినప్పటినుండీ ఈ సౌకర్యం వారికి లభించగలదన్నారు

మూడు సంవత్సరాలూ - అంతకు పైబడి పై పదవుల్లో తాత్కాలికంగా పనిచేస్తున్న గుమాస్తాలను వారా పదవులలో శాశ్వతంగా వుండినట్లే ఎంచి వారికి రిటైర్ అయినప్పుడు ఇవ్వవలసిన సౌకర్యాలన్నింటినీ కలుగజేయడానికికూడా నిర్ణయించామని ఆయన ప్రకటించారు

కొత్త పే కమిషన్ నియమించాలనే సభ్యుల కోర్కెను ఆయన నిరాకరించారు

బడ్జెట్ రహస్యాల వెల్లడిపై విచారణ

బొంబాయి, మార్చి 7

కేంద్ర బడ్జెట్ రహస్యాల వెల్లడి గురించి బొంబాయి పోలీస్ స్పెషల్ బ్రాంచివారు విచారణ ప్రారంభించారు నగరంలోని పెద్దవ్యాపారస్థులను నిన్నటినుంచి ప్రశ్నించి సమాచారం సేకరిస్తున్నారు ఇంతవరకూ ఎవ్వరినీ అరెస్టు చెయ్యలేదు

సంయుక్త మహారాష్ట్రం కోసం సత్యాగ్రహం

శుక్రవారంనాడు బెల్గాంలో ప్రారంభం

"కేసరి" పత్రిక [illegible] శ్రీ జె యస్ తిలక్ [illegible] 12 మందితో కూడిన ఒక సత్యాగ్రహదళం బెల్గాం పట్టణంలో వచ్చే శుక్రవారంనాడు నిషేధాజ్ఞలను ధిక్కరించి సత్యాగ్రహం చేయడానికి నిశ్చయించుకున్నది

బొంబాయి, బెల్గాం, కార్వార్‌లను మహారాష్ట్రంలో కలిపించడానికి సంయుక్త మహారాష్ట్ర సమితి జరపదలచిన సత్యాగ్రహఉద్యమంలో ఇదొక భాగం

సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ యస్ యమ్ జోషి బెల్గాం ఉద్యమం సత్యాగ్రహ పోరాటంలో మొదటి దశని వర్ణించారు రెండో దశ మార్చి 16న ప్రారంభం కాగలదన్నారు అప్పుడు మహారాష్ట్రమంతటా సత్యాగ్రహం ప్రారంభించబడుతుందన్నారు సత్యాగ్రహ పోరాటంలో మూడో దశ బొంబాయిలో రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ప్రారంభ మవుతుందని చెప్పారు

సంయుక్త మహారాష్ట్ర సమితి వామపక్షాల ప్రతినిధులతో గత నెలలో ఏర్పడి సత్యాగ్రహ ఉద్యమం నడిపేందుకు సమితి తరఫున ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పరచారు ఈ సంఘంలో ఒక్కొక్క పార్టీ తరఫున ఇద్దరు ప్రతినిధులు చొప్పున వున్నారు

విశాలాంధ్ర సాధన

ఉద్యమానికి తోడ్పడిన పత్రికలకు అభినందనలు

విజయవాడ, మార్చి 7

విశాలాంధ్ర ఉద్యమానికి సర్వవిధాలా సహకార మిచ్చినందుకు పత్రికలను అభినందించడానికిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయంవారు స్థానిక పత్రికావిలేఖరులకు విందు యిచ్చారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని అంతరంగిక కార్యదర్శి శ్రీ ఎ వి రమణరాజుగారు యీ సందర్భంలో ప్రసంగించుతూ విశాలాంధ్ర సమస్య సందిగ్ధావస్థలో పడిందని తెలిసినప్పటినుండి తెలుగు ప్రజలు చేసిన ఆందోళనకు పత్రికలు పూర్తి సహకారమిచ్చి తోడ్పడినందుకు కృతజ్ఞత తెలిపారు

* * *

కుట్టంచేరి మునిసిపల్ ఎన్నికలలో స్వతంత్రులు అధిక సంఖ్యలో ఎన్నికైనారు

ఇంటిఅద్దె అలవెన్సు తగ్గరాదు

విశాఖ కేంద్రప్రభుత్వ కార్మిక సంఘాల కౌన్సిల్ విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 5

విశాఖపట్నంలోవున్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్మిక సంఘాల కౌన్సిల్ సమావేశం నిన్నసాయంత్రం ఇండియన్ నేషనల్ ఆర్డ్‌నెన్సు డిపో సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో శ్రీ బి యస్ మల్లికార్జునరావుగారి అధ్యక్షతను జరిగింది

అడ్ హాక్ కమిటీ తయారు చేసి నిబంధనావళిని సమావేశ ఆరంభంలో అంశాలవారీగా చర్చించి, కొన్ని చేర్పులతో అంగీకరించారు

ఈ కౌన్సిల్‌కు 1956 57 సంవత్సరానికి దిగువవారిని కార్యకర్తవర్గంగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ బి యస్ మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు శ్రీ యం వి భద్రం, శ్రీ బి ఆర్ మోహనరావు (పోస్టల్) కార్యదర్శి శ్రీ బి రంగారావు (యం ఇ యస్) సహాయ కార్యదర్శులు శ్రీ యస్ గణపతిరావు (రైల్వే) శ్రీ యస్, జా కిరామయ్య (రైల్వే మెయిల్ సర్వీసు), కోశాధికారి శ్రీ గోపీనాథరావు (యం ఇ యస్)

విశాఖపట్నమును ఏ నుంచి 'బి' గ్రేడు మున్సిపాలిటీగా పెంచాలని కోరుతూ తీర్మానించారు

బేసిక్ జీతంలో కరువుభత్యాన్ని కలిపివేసే కారణంగా యిప్పుడు లభిస్తున్న ఇంటిఅద్దె అలవెన్సు తగ్గరాదని కోరారు

కేంద్ర వేతనాల కమిషన్ సిఫార్సుల ననుసరించి జీవనవ్యయ సూచీ సంఖ్య పెరుగుదల ననుసరించి, కరువుభత్యాన్ని కూడా పెంచాలని కోరారు

వాల్తేరు రైల్వే స్టేషనులో మార్చి 8వ తేదీనుండి 5 రోజులవరకు ప్రతి నెలజీతాలు తీసుకోకుండా జీతాల సత్యాగ్రహంచేస్తున్న గుమాస్తాల కోర్కెలకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు

మొదటి మూడు తీర్మానాలను ప్రముఖంగా ప్రజలముందుకు కొనిపోయేందుకు కార్మిక ప్రదర్శనం, బహి[illegible] [illegible] ఏర్పాటు [illegible]చేయడ[illegible] [illegible]నిశ్చయించారు

అనంతపురంజిల్లా రొద్దంలో యువజన శిక్షణా శిబిరం

భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన మే నెలలో నడపడానికి నిర్ణయం

అనంతపురం, మార్చి 8

భారత్ సేవక్ సమాజ్ రొద్దం జాతీయ వికాస కేంద్రం జాయింటు కన్వీనరు శ్రీ కె సాంబమూర్తిగారు యిలా వ్రాస్తున్నారు

అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకాలోని రొద్దం జాతీయవికాస కేంద్రమయిన రొద్దంలో 'మే' నెలలో రెండు విద్యార్థి, యువజన క్యాంపును నడుప భారతిసేవక సమాజమువారునిర్ణయించినారు సుమారు 150 మందికి శిక్షణ ఇవ్వబడును భోజన, వసతి, ఖర్చులు సమాజమే భరించును శిక్షణానంతరము భారతిసేవక సమాజకేంద్ర కమిటీ, న్యూఢిల్లీవారిచే జారీచేయబడు సర్టిఫికెట్లు ఇవ్వబడును 25 సం॥ లోపలనుండు విద్యార్థి యువజనులు చేర్చుకొనబడుదురు

ఒక అణాబిళ్ళ అంటించి తమ స్వంత అడ్రసు వ్రాసిన కవరు క్రింది అడ్రసుకు పంపినవారికి దరఖాస్తు ఫారము, తదితర వివరములు పంపబడును

కారుప్రమాదంలో కార్మికుని మరణం

నెల్లూరు, మార్చి 6

మద్రాసునుండి తెనాలి వెళుతున్న ఎమ్ ఎస్ వై 2685 నంబరుగల (సినిమా నటీమణుల) కారు ఈనెల 3వ తేదీ ఉదయం 6-45 గంటలప్పుడు 'దగామిట్ట వద్ద గుడిపాటి గురవయ్య అను మునిసిపల్ కార్మికుని మీదుగా పోయింది ఆ కార్మికుని వెంటనే ఆ కారులోనే ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు ఇతని ఎడమ కాలు తీసివేయబడింది అతడు మరునటిరోజు రాత్రి ఆస్పత్రిలో చనిపోయాడు రోడ్డుకు తూర్పుప్రక్కగా ఈప్రమాదం జరిగిందని అక్కడ పడిన నెత్తురు మరకలవల్ల తెలుస్తున్నది

నెల్లూరు ఎయిడెడ్ స్కూళ్లు మాత్రం ప్రభుత్వ వశం

◆◆◆

ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలు

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి

ప్రస్తుతానికి నెల్లూరుజిల్లాలో వుండే ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుందని, ఇతర జిల్లాల్లో తీసుకోదని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యల్లమందారెడ్డిగారడిగిన ప్రశ్నకు నేడు సమాధానం చెబుతూ అన్నారు

ధనాభావ చేత గడ అనుకున్నట్లు విశాఖలో కూడా ఈ పథకాన్ని అమలుజరుపబోవడంలేదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు

ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం తీసుకొని జిల్లాబోర్డులకు అప్పగించుదామని విద్యాశాఖ డైరెక్టరు సూచించుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు

ప్రభుత్వం నడపించుకున్న ప్రాథమిక పాఠశాలల్లో ఇకముందు చేర్చుకొనబోయే ఉపాధ్యాయులకు ప్రభుత్వ స్కేళ్ళుగాక, జిల్లాబోర్డుల స్కేళ్ళనే యివ్వడానికి నిశ్చయించినట్లు తెలియజేశారు

ప్రభుత్వం వశంచేసుకున్న పాఠశాలల మేనేజిమెంట్లకు నష్టపరిహారం యిచ్చే సమస్యను ఆలోచిస్తున్నామని ఆయన తెలియజేశారు

మూడవఫారం వరకు ఉచిత విద్య

మూడవఫారం వరకు ఉచితవిద్యకు అవకాశం కల్గించాలంటే ప్రస్తుతం డబ్బు చాలదని, మద్రాసులో సుమారు 15 లక్షలు అదనపువ్యయం అయిందని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

ఆంధ్రబడ్జెట్‌పై అన్ని పక్షాల సభ్యుల అసంతృప్తి

కర్నూలు, మార్చి 7

ఆంధ్ర శాసనసభలో నేడు బడ్జెట్‌పై ప్రసంగించినసభ్యులందరూ కూడా అసంతృప్తిని ప్రకటించారు బడ్జెట్‌లో కొత్త ఏమీలేదని విమర్శించారు

మూర్తిరాజు (కాంగ్రెసు) ఈ బడ్జెట్ చూడడానికి చాల సుందరంగానే వుంది అదిచ్చే ఫలితం శూన్యమని చెప్పకతప్పదు ఈ బడ్జెట్‌ను చూశాక ఏ గ్రామానా అభివృద్ధి సాధించగలమని గ్రామప్రజలకు ఏమీ చెప్పలేం అప్పులైనాచేసి ప్రజలకు సౌకర్యాలు చేకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైవుంది కనీసం ప్రాథమిక అవసరాలైనా ప్రభుత్వం తీర్చవలసివుంది కులతత్వ భేదాలు ప్రభుత్వంలో కన్పిస్తూనే వున్నాయి విద్యాస్థాయి తగ్గిపోయింది 1953 సం॥ నాటి వరదలకు ప॥ గోదావరి, తూ॥ గోదావరిజిల్లా ప్రాంతీయులకు యిస్తామన్న గ్రాంటు యింకా యివ్వలేదు వాటిని తక్షణమే అందజేయాలి రైతులకు, కూలీలకు విద్యాసౌకర్యము చేయడంలేదు ప్రజలకు మన అభివృద్ధిగూర్చి ప్రశ్నలకు జవాబు చెప్పలేకున్నాం అప్పులు ధనికులకేగాని, పేదవాళ్ళకివ్వడంలేదు ఆరోగ్యంగూర్చి ప్రచారమే లేదు ప్రకృతి చికిత్స విధానాన్ని ప్రభుత్వం ప్రజలలో ప్రచారం చేయాలి

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య రైతుల పన్నులద్వారా వచ్చిన డబ్బును రైతులకే ఖర్చు చేయాలి డ్రైనేజ్‌స్కీములు అమలుపరచాలి రైతులకు అవసరమగు సరకులు కోఆపరేటివ్ సొసైటీద్వారా ప్రభుత్వం అందజేయాలి ఉచిత విద్యాసౌకర్యాలను వెనుకబడిన తరగతుల వారికి వెంటనే ఏర్పాటు చేయాలి బడ్జెట్‌ను బలపరుస్తున్నాను

శ్రీ బి సూర్యనారాయణ (సోషలిస్టు) బంజరు భూములు పేదలకు పంచాలన్న తీర్మానం 1954 సం॥లో పాస్ అయింది కాని దాన్ని బుట్టదాఖలాచేసి, బంజరు అమ్మాలని అంటున్నారు ఆ విధానం ఎవరికి లాభం? ధనికులకని వేరే చెప్పక్కరలేదు! సోషలిజం కోరే మీరు పేదలపై, రైతులపై పన్నులను ఎక్కిస్తున్న యీ మీ విధాన మేమిటి? సోషలిస్టులు యేమి చేస్తున్నారని శ్రీ శివానందరావుగారన్నారు మేము ఈ విషయం నెహ్రూగారికి [illegible] సమర్పించబోగా మావారిని యీ ప్రభుత్వం అరెస్టు చేసింది హరిజనుల పురోభివృద్ధికి యీ బడ్జెట్ ఏమీ వుపకరించదు విశాఖలో ఒక్క ప్రయోజన విద్యాకేంద్రంకూడా లేదు డబ్బుమాత్రం ఖర్చు అవుతోంది ఈ డబ్బు ఏమవుతోంది? సముద్రతీరాన వున్న చేపల పరిశ్రమపై జీవిస్తున్నవారికి ఎలాంటి వసతులను ప్రభుత్వం కలిగించడంలేదు వారికి 2, 3 గ్రామాలకు ఒక్క స్కూలైనా స్థాపించాలి వ్యవసాయకూలీల కనీస వేతనాలు రాష్ట్రం మంతటా అమలుపరచాలి హరిజనసంక్షేమశాఖ ఏమీచేయడం లేదు ఈ అన్నింటిని గుర్తించుకొని ప్రభుత్వం వ్యవహరించాలి బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నాను

రహింతుల్లా (కా) రాష్ట్రంలో సబ్బు పరిశ్రమ బాగున్నది దానిని ప్రభుత్వమే తీసుకుంటే - లాభం ప్రభుత్వమే పొందవచ్చు బడ్జెట్‌లో లోపాలు చాలా వున్నాయని చెప్తూ బడ్జెట్‌ను సమర్థించారు

కోదండరామయ్య (కాం) కాంగ్రెసుపార్టీ సభ్యునిగా గత్యంతరం లేక ఈ బడ్జెట్‌ను సమర్థిస్తున్నా వ్యక్తిగతంగా ఈ బడ్జెట్ వలన ప్రజల కేలాంటి మేలుకలగదని చెప్పగలను పన్నులు విధించడమే ఈ ప్రభుత్వ తన బాధ్యతగా తలుస్తున్నదా? ఈ ప్రభుత్వం ఏమీ చేయడంలేదని ప్రజలు అడుగుతున్నారు ఈ ప్రభుత్వ విధానాన్ని మార్చాలి తిరిగి ఎన్నికలు ఈ 56లో వస్తే కాంగ్రెస్ వాళ్ళు రాలేము

మౌలానా సాహెబ్ (కాం) కాంగ్రెస్‌లోనే ముఠా తత్వాలు వున్నాయి అవి పోవాలి యీ బడ్జెట్‌లో లోపాలు చాలా వున్నాయి అయినా దీన్ని బలపరుస్తున్నాను ఇకముందైనా ప్రజలకు పనికివచ్చే బడ్జెట్ తయారుచేయాలి

శ్రీ పువ్వల సత్యనారాయణ (కమ్యూ) మనమిప్పుడు ఒక చరిత్రాత్మక ఘట్టంలో వున్నాం అటు చైనాలో 60 కోట్లమంది, ఇటుభారతదేశంలో 36 కోట్లమంది దాదాపు 100 కోట్ల ప్రజానీకం బానిసత్వ శృంఖలాలను తెంచుకొని మన అభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలను వేసుకుంటున్నా ఆర్థిక పరాధీనతనుండి, నిరుద్యోగ స్థితినుంచి, బయటబడి సోషలిస్టు విధాన తో వర్గ సామరస్యం తేవాలని నెహ్రూగారు గత అమృతసర్ కాంగ్రెస్ మహాసభలో అన్నారు కాని యీ బడ్జెట్ మాత్రం ఆ సోషలిజం శూన్యం అని తెలుస్తోంది ఉదాహరణకు ఐ ఎల్ టి డి ఆర్థికవ్యవస్థ బానిసత్వానికి అది ఒక గుర్తు దీనిని ప్రభుత్వమే తీసుకోవాలి దాని ఆర్థిక వనరాలను అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నాము ఆవిషయంలో ప్రభుత్వం వెనక అడుగు వేస్తోన్నది ఆంధ్రదేశంలో నిరుద్యోగం విపరీతంగా వుంది ఆ లెక్కలు ప్రభుత్వంవద్ద లేవు ఎంతమంది ఏయే తరగతులలో దేశాభివృద్ధికి వుపయోగపడుతారన్న దృష్టి ప్రభుత్వానికి లేదు నెహ్రూ చెప్పినసోషలిజాన్ని రాష్ట్రప్రభుత్వం గణనలోనికి తీసుకోలేదు వ్యవసాయ కూలీలగూర్చి కేంద్రం 4 సూచనలిచ్చింది వాటిని ప్రభుత్వం ఎంతవరకు అమలుపర్చింది కూలీలు ఎంతవరకు అభివృద్ధి పొందారు? ఆ సూచనలు ఈ బడ్జెట్‌లో లేవు అందుకే మేము వ్యతిరేకిస్తున్నాము కాంగ్రెసువారు అందరూ వ్యతిరేకిస్తున్నారు ఈ బడ్జెట్ ప్రజాభ్యున్నతికి యేమాత్రం పనికిరాదు

తర్వాత శ్రీయుతులు చెంచయ్యనాయుడు గున్నయ్య,రామబ్రహ్మం, ఎన్ నారాయణప్ప, సూర్యనారాయణరాజు మాట్లాడుతూ బడ్జెట్‌ను విమర్శించారు

ప్రధాని ప్రకటనకు రంగాగారి హర్షం

హైద్రాబాదు, మార్చి 8

విశాలాంధ్రనిర్మాణానికి ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు హర్షం తెల్పుతూ రంగాగారు ఒక ప్రకటన చేశారు

తెలంగాణా ప్రజలు సత్వరాభివృద్ధి పొందాలనీ, భారతమణి మకుటంలో ఆంధ్రదేశం వెలలేని మాణిక్యంలా భాసించేటట్లు చేయడానికి ఆంధ్ర తెలంగాణాలు ఏకమై పాటుపడాలనీ ఆయన ఆశించారు

తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని చూరగొన గలిగినందుకు తెలంగాణా నాయకులనూ, దేశభక్తిని ప్రదర్శించినందుకు ఆంధ్ర నాయకులనూ ఆయన అభినందించారు తాను మంచంమీద లేవలేని స్థితిలో వుండికూడా తెలంగాణా ప్రజలలో నిరాశ రేకెత్తకుండా చూడగలిగినందుకు శ్రీకొండా వెంకటరంగారెడ్డిగారిని ఆయనప్రత్యేకంగా అభినందించారు

ప్రధాని ప్రకటనకు పలువురి హర్షం

హైద్రాబాదు, మార్చి 7

విశాలాంధ్రను ఏర్పాటు చేయడానికి భారతప్రభుత్వంనిర్ణయించినందుకు విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ పాగ పుల్లారెడ్డిగారు హర్షాన్ని ప్రకటించారు

1950లో నిజామాబాదులో జరిగిన హైద్రాబాదు స్టేటు కాంగ్రెసు సమావేశము హైద్రాబాదురాష్ట్రాన్ని విభజించి ప్రక్కనవున్న ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలతో కలిపివేయాలని తీర్మానించిందనీ, ఇప్పుడు ఆ నిజామాబాదులో విశాలాంధ్ర స్థాపన ప్రకటన జరగడంలోని ఔచిత్యము, సందర్భశుద్ధి గమనించ తగియున్నదనీ శ్రీ పుల్లారెడ్డిగారన్నారు విశాలాంధ్రలో ముక్కోటి తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధి జరగగలదని ఆశిస్తున్నామన్నారు

దేశానికి విశాలాంధ్ర తలమానికం కావాలి

పశ్చిమకృష్ణా రాజకీయ బాధితుల సంఘం అధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు విశాలాంధ్ర నిర్మాణానికి కృషిచేసిన నాయకులందరికీ ధన్యవాదాలర్పించారు

వాన్‌గార్డు ఇన్సూరెన్సు కంపెనీ మేనేజర్ శ్రీయుత పట్టాభిరామయ్యగారు ఒక ప్రకటనచేస్తూ విశాలాంధ్ర పత్రిక స్థాపించినదాదిగా విశాలాంధ్రను గూర్చి చేసిన ఆందోళనను ఆంధ్రులెన్నడూ మరువరు మార్చి 5వ తేదీ ఆంధ్ర ప్రజానీకానికి పర్వ సమయం ఇంటింటా, వాడవాడలా స్వీటుపార్టీ శ్రీరాములుగారి దివ్య స్మృతికి శ్రద్ధాంజలులు అర్పించారు ఆంధ్ర కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి చెప్పినరీతిగా యిక అభిప్రాయభేదాలు అవతల పెట్టి యావదాంధ్రదేశ సర్వతో ముఖాభివృద్ధికి పూనుకోవలసి వున్నది" అన్నారు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారినీ, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లను ప్రత్యేకంగా అభినందించారు తెలంగాణాలో విశాలాంధ్రకు సుముఖమైన వాతావరణాన్ని కల్పించినందుకు హైద్రాబాద్ కమ్యూనిస్టు నాయకులను అభినందించారు విశాలాంధ్ర భారతదేశానికి తలమానికమైన రాష్ట్రంగా వర్థిల్లాలన్నారు

మూడవఫారం వరకూ ఉచితవిద్య

ప్రభుత్వానికి ఆంధ్రశాసనసభ కాంగ్రెసుపార్టీ సిఫార్సు

కర్నూలు, మార్చి 7

ఆంధ్రరాష్ట్రంలో మూడవఫారం వరకూ ఉచితంగా విద్యాబోధచేసే పద్ధతిని అమలుజరపాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి కాంగ్రెసు శాసనసభాపక్షంవారు నిర్ణయించినట్లు తెలుస్తోంది

ఏడా 12 వందలరూపాయలకు మించని ఆదాయంగల వారి పిల్లలకు స్కూలుఫైనలు వరకూ ఉచితంగా విద్య చెప్పించాలని శ్రీ ఎస్ వి చెంగల్వరాయనాయుడుగారు ప్రతిపాదించిన తీర్మానంమీద చర్చ జరిపి కొసకు ఈ నిర్ణయం చేశారట

పార్టీనాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు ఈ సిఫార్సును గురించి శ్రద్ధగా ఆలోచించగలమని చెప్పారట

ఉప్పు పన్ను వేయాలని కాంగ్రెస్‌సభ్యుని సూచన

రాజ్యసభలో బడ్జెటుపై చర్చలు

న్యూఢిల్లీ మార్చి 7

నేడు రాజ్యసభలో బడ్జెటుపై జరిగిన చర్చలలో ఒక కాంగ్రెసు సభ్యుడు ఉప్పు పన్ను వేసి ప్రణాళిక కవసరమైన ధనాన్ని సేకరించవలసిందని కోరారు

శ్రీ జశపత్‌రాయ్ కపూర్ అనే కాంగ్రెసు సభ్యుడు బడ్జెటుపై ప్రసంగిస్తూ ఉప్పుమీద పన్ను వేస్తే అయిదేళ్ళలో నూటఏభయి కోట్లు ఆదాయం వస్తుందనీ, దానిని ప్రణాళిక ఖర్చుల కుపయోగించవచ్చుననీ అన్నారు

చర్చ ప్రారంభంలో శ్రీ హెచ్ సి దాసప్ప (కాం మైసూరు) మాట్లాడుతూ గడిచిన కొద్ది సంవత్సరాలలో దేశ ఆర్థికవ్యవస్థ బాగుపడిందన్నారు చేతిలో బాగా డబ్బు మెదులుతుండడ చేత జనం సరుకులు ఎక్కువగా కొంటున్నా సరిపడేటంత వస్తూత్పత్తి జరుగుతూ దన్నారు వాడుకునే వస్తువుల కొరత ఏర్పడినప్పుడే ద్రవ్యోల్బణం ఏర్పడుతుందన్నారు పల్లెటి ప్రాంతాలలో గృహనిర్మాణావసరాలకై తక్కువ ధనం కేటాయించారనీ, హిందీ మాతృభాష కాని ప్రాంతాలలో హిందీ ప్రచారానికి చేసిన ఏర్పాట్లు చాలవనీ ఆయన అసంతృప్తి తెలిపారు

బేటరీ-లైట్లమీదవేసేపన్ను బీదవాడికి నష్టకరమని శ్రీ కె మాధవమీనన్ అన్నారు

ప్రజాసోషలిస్టు పార్టీసభ్యులు శ్రీ బి సి ఘోష్ ప్రసంగిస్తూ పన్నుల భారం అందరిమీదా సమానంగా లేదన్నారు బడ్జెట్‌లో సోషలిజానికి వ్యతిరేకమయిన వన్నీ వున్నాయి దేశం ఇంతకంటె ఆర్థికభారం వహించడానికి సంసిద్ధంగావున్నా ఆర్థికమంత్రి దానిని ఉపయోగించుకోలేదన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ లాల్‌చంద్ దోస్తీ వ్యక్తి స్వాధీనంలోని పరిశ్రమలకు ప్రాధాన్యం ఎక్కువ ఇవ్వాలన్నారు ఈ విషయమై ప్రభు[illegible] [illegible]డచిన ర దేళ్ళలోనూ పరస్ప[illegible] విధ[illegible] [illegible]నవలంబి చిం[illegible], అ[illegible] ఇప్పుడు పన్నులు మరి [illegible] చేయకుండా తగుమాత్రంగా వుంచినందుకు ధన్యవాదాల నర్పిస్తున్నాననీ అన్నారు అతివాదుల ప్రచారమోసంలో పడి అత్యధికంగా పన్నులు వేయరని ఆశిస్తున్నా అన్నారు

పాకిస్తాన్ బాగ్దాదు కూటమిలోనూ, ఇతర యుద్ధ కూటాలలోనూ చేరింది గనక దేశరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాలని మౌలానా మహమ్మద్ ఫరూకీ అన్నారు

బ్యాటరీలైట్లు,సబ్బులమీద పన్ను వేయడాన్ని నామినేటెడ్ సభ్యులు ఎ ఆర్ వాడియా ఖండించారు దేశంలోకి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాలన్నారు

ప్రపంచంఅంతా అయుధాలకోసం కలవరిస్తుంటే, భారతదేశం తనపై దాడులు రాగలవనక సంసిద్ధం కావాలన్నారు సైనికులలో సంతృప్తి, సేనానాయకులలో సమర్థతా వుండాలనీ, అందుకు సరిపడేటట్లు కొంచెం ఎక్కువ ధనం ఖర్చు చేయాలనీ అన్నారు

ఋణగ్రస్త ద్రవ్యవిధాన ఫలితాలను తలచుకొంటే భయం వేస్తూ దని శ్రీజె ఎస్ బిసాత్ (గుంపి, కాం) అన్నారు విశ్వవిద్యాలయాల చదువు, ఉన్నత విద్యాకేంద్రం తీసుకొని నిర్వహించాలంటూ ఆయన ఇల్లాఅన్నారు

"ఏ భాషకానీండి దేశానికి ఒకే భాష వుండాలి దాన్ని దేశం అంతటా నిర్బంధం చేయాలి

మధ్యప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్ ఎ దుబే బడ్జెటు దయామయంగా వుందన్నారు విద్యారోగ్య శాఖలకు ఎక్కువ అధికారాల నివ్వాలన్నారు

దేశరక్షణ పరికరాల్ని ఒకే ఒక దేశంనుండిగాక రెండుమూడు దేశాలనుంచి తెప్పించుకోవడం మంచిదన్నారు

దేశం ఇంతకంటె భారం, బాధ్యత కల్గించే సోషలిస్టు బడ్జెటుకోసం ఎదురు చూస్తూందనీ, చివరకు వచ్చిన బడ్జెటు అంత ప్రోత్సాహకరంగా లేదనీ బీహార్ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడుఅన్నారు సంపదమీదపన్ను, ఆదాయాల గరిష్ఠ పరిమితి పెట్టడం ఎన్ను వేయాలన్న ప్రణాళికాసంఘ సూచనలు అమలు జరిగేటట్లు చూడాలని ఆయన అన్నారు ప్రజలనుంచి తీసుకోదలచిన ఋణ పరిమితుల నింక పెంచవచ్చు ననికూడా అన్నారు

ఏ సంవత్సరం బడ్జెటు చూసినా భారతదేశపు దారిద్ర్యం కళ్ళకు కట్టినట్లు అగుపిస్తూందని నామినేటెడ్ సభ్యుడు ఆర్ కె ముఖర్జీ అన్నారు భారతదేశం చుట్టూవున్న యుద్ధ వాతావరణం, పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చే సైనిక సహాయం దృష్ట్యా భారతదేశ రక్షణవ్యయం ఇంకా పెంచాలన్నారు

జాతీయాదాయం పెరిగినా, అది అందరికీ సమంగా పంపకం కాలేదందుకు విచారం తెలిపారు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జె వి కె వల్లభరావు, డివిడెండ్లపై పన్నులేస్తే చాలదనీ, వారికి గరిష్ట పరిమితిని నిర్ణయించాలనీ ఆయన అన్నారు

కాయ నూనెల మీదా, డీజెల్ నూనెలు, సబ్బుల మీద వేసే పన్ను బీదవాడికి నష్టకరం అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ రాజగోపాల్ నాయుడు అన్నారు

ఆయన వుపన్యాసం జరుగుతుండగా సభ రేపటికి వాయిదాపడింది

ఈనాముల బిల్లుపై హైద్రాబాద్‌శాసనసభ చర్చ

ప్రతిపక్ష నాయకుని విమర్శ

హైద్రాబాద్ మార్చి 7

హైదరాబాద్ శాసనసభలో నేడు 1956 ఈనాముల నివారణబిల్లు మొదటి పారం ఆమోదించబడింది

కొద్దికాలం క్రితం జారీచేసిన ఈనాముల రద్దు ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టారు

బిల్లుపైచర్చకు ముఖ్యమంత్రి సమాధానం యిస్తూ రాష్ట్రం భాషాప్రయుక్తంగా విడదీసేలోగా ఈచట్టం అమలులోకి రావడానికి వీలుగా ఈ సమావేశంలోనే బిల్లును ఆమోదించాలని అన్నారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే బిల్లును ప్రతికూలిస్తూ ఈ బిల్లు భూసంస్కరణకు అనుగుణ్యంగా ఉన్నట్టు హైద్రాబాదు ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించలేకపోయిందన్నారు ఈ బిల్లు వెనుక కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని అన్నారు ప్రభుత్వం అవలంబించిన కౌలుదార్ల వ్యతిరేక విధానాన్ని విమర్శించారు కౌలుగాళ్ళకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం ఎంతో మందకొడిగా వ్యవహరిస్తోందన్నారు ముఖ్యమంత్రి వతన్‌దారీ విధానాన్ని రద్దుచేస్తామని అన్నారు కాని, ఇంతవరకు ఎట్టి చర్య తీసుకోలేదు

క్రప్ సంస్థవారిచే మూడు సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణం

ఢిల్లీ మార్చి 6

సుప్రసిద్ధ జర్మన్ ఉక్కుకంపెనీ క్రప్ సంస్థకు యజమాని అయిన ఆల్‌ఫ్రెడ్ క్రప్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తన కంపెనీ భారతదేశంలోని కొన్ని కంపెనీల కోసం మూడు సిమెంటు ఫ్యాక్టరీలు కట్టిపెట్టుతూవున్నదన్నారు

దక్షిణ భారతదేశంలోని నెవేలిలో లిగ్నైట్ పరిశ్రమకు కావలసిన యంత్రాలను కూడా ఇస్తామని తాము చెప్పినట్లు ఆయన అన్నారు

క్రప్‌సంస్థా, తూర్పు జర్మనీకి చెందిన డెమాగ్ కంపెనీ కలిసి నిర్మిస్తున్న రూర్కెలా ఉక్కు కర్మాగారంలో అత్యాధునికములైన యంత్రాల్ని నెలకొల్పుతున్నారనీ, ఇవి మును ప్రాణవాయువు సహాయంతో ఉక్కుగామార్చే కంపెనీల్లు ప్రపంచంలో దీనితో మొదటివవుతా యనీ ఆయన అన్నారు

ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, తమ కంపెనీ అప్పుచేసే స్థితిలో లేదనీ, అప్పుమాటే[illegible] పశ్చిమజర్మనీ ప్రభుత్వం చూడవలసి వుంటుందనీ అన్నారు

ఆగ్నేయాసియా కూటమిలోని బడుగు దేశాలకు సాయం

డల్లెస్ కేసీల వివరణ

కరాచీ, మా

తమ దేశాల పార్లమెంటులు అ రిస్తే ఆగ్నేయాసియా కూటమి డుగుదేశాలకు అధికంగా సహాయం ఇవ్వడానికి అభ్యం లేదని అమెరికా, ఆస్ట్రేలియా శాంగ మంత్రులు డల్లెస్ కూటమి సమావేశంలో అధికారవర్గాలనుంచి వినబ

అటు సైన్యాలకీ, ఇ కూడఉపయోగపడే ఉ లున వస్తువులను ఖరీదుగలవానిని ఆస్ట్రే దని రిచర్డ్సుకేసీ ప

ఆగ్నేయాసియా [illegible] ఒక ఆర్థిక [illegible] థాయ్‌లాండ్ [illegible] చేసిన ప్రతి పాదనను సభ అంగీకరించింది

ఈ దేశాల ఆర్థిక సంబంధాలను దృఢపరిచేటందుకై ఆర్థిక నిపుణులు పారిస్‌లో సమావేశం అవుతే బాగుంటుందని ఫ్రెంచి విదేశాంగమంత్రి పినే సూచించారు

అంతశ్శత్రువుల కార్యకలాపాల పరిశోధనకై ఒకసంస్థను బ్యాంకాక్‌లో స్థాపించాలన్న డల్లెసు ప్రతిపాదనను సభవారు అంగీకరించారు

ఇల్లాంటి పరిశోధనాసంస్థకన్న ఒక దేశంతో ఒక దేశ సంప్రతించుకోవడంద్వారా అంతశ్శత్రువులను ఎదుర్కోడం సులభంకాగలదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్‌లాయిడ్ తన ఉపన్యాసంలో అన్నారు

రేపు కూటమి రాజ్యాల సైనిక సలహాదార్ల నివేదికలను సభ పరిశీలిస్తుంది దానితో సభా కార్యక్రమం ముగుస్తుంది

విశాలాంధ్ర - కర్ణాటక ఏకీకరణ సమస్య

ప్రధాని నెహ్రూతో కొంతమంది ఆంధ్ర ప్రముఖుల సంప్రతింపులు

కర్నూలు, మార్చి 7

విశాలాంధ్ర కర్ణాటకలఏకీకరణ సమస్య మొన్న మరల తలెత్తింది ఐదుగురు ఆంధ్ర ప్రముఖులు మొన్న ప్రధాని నెహ్రూను సికింద్రాబాదు స్టేషనులో కలుసుకొని సమస్యను ప్రస్తావించినట్లు వారిలో ఒకరు నేడు పత్రికల వారికి చెప్పారు

ప్రధాని నెహ్రూను కలుసుకొన్న ఆ అయిదుగురు ప్రముఖులూ వీరు ఆంధ్ర స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ ఎ బి నాగేశ్వరరావు, ఉమ్మడి మద్రాసులో మంత్రిగా వుండిన శ్రీహాలహర్వి సీతారామరెడ్డి, మాజీ ఆంధ్రమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు మాజీ అధ్యక్షుడు శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు, ఆంధ్ర డిప్యూటీస్పీకర్ శ్రీ కల్లూరి సుబ్బారావుగార్లు

ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల ఏకీకరణవల్ల అనేక జటిల సమస్యలు పరిష్కారమౌతాయి కాబట్టి ఆ సమస్యను గురించి అవశ్యం ఆలోచించాలని వారిలోఒకరు పత్రికలవారితో చెప్పారు ఆంధ్ర కన్నడ భాషలకు లిపి ఒకలాంటిది అవడమే కాకుండా ఉభయ రాష్ట్రాలకు 500 మైళ్ల ఉమ్మడి సరిహద్దు వుందన్నారు

తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ సమావేశం

హైద్రాబాదు, మార్చి 6

తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలనుండి 21 తేదీ వరకు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది

గన్నవరం వీధులలో భరింపరాని మురికి

గన్నవరం, మార్చి 5

కృష్ణాజిల్లా గన్నవరంలో గత అయిదురోజులుగా వీధులూడ్చేవారు లేనందువల్ల, వీధులన్నీ చెత్తకుప్పలు, కసవురా మురికితో దుర్వాసన కొడుతున్నవి జిల్లాబోర్డువారు వీధులూడ్చేవారిని తొలగించినందువల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తెలుస్తున్నది

ప్రజారోగ్యానికి భంగం కలుగుతున్నందువల్ల వెంటనే వీధులూడ్చేవారిని నియమించాలని కోరుతూ శ్రీ తుర్లపాటి వెంకటకుటుంబరావుగారు ఆంధ్ర ప్రభుత్వ స్థానికపరిపాలనశాఖామంత్రికి తంతి పంపించారు

కడప బస్సుకంపెనీ కార్మికులచే వెట్టి

కార్మిక శాఖ ఉపేక్ష చేస్తున్నందుకు నిరసన

కడప, మార్చి 6

కడప గానియారోడ్ ట్రాన్సుపోర్టు కంపెనీ, రహమాల్ బస్ సర్వీసు, మహామీరీ ట్రాన్సుపోర్టు కంపెనీ మహమ్మద్‌హుసేన్ బ్రదర్సు కంపెనీలలో కార్మికులచే వెట్టి చాకిరీ చేయించుకొంటున్నప్పటికీ ఉపేక్ష వహిస్తున్న కార్మిక శాఖ చర్యను నిరసిస్తూ కడపజిల్లా మోటారు వర్కర్సు యూనియన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు

జిల్లాలో ఎక్కువ బస్సు సరియైన స్థితిలో లేక ప్రమాదాలు జరుగుతున్నవని, వీటిని అరికట్టడానికై మోటారు వెహికిల్సు ఇన్‌స్పెక్టర్, రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు తగు చర్యతీసుకోవాలని కోరారు

భూమిశిస్తుపై సర్‌చార్జి బిల్లు

మాగల్లు పంచాయితీ నిరసన

మాగల్లు మార్చి 5

అసలే అధికపన్నులతో సతమతమవుతున్న రైతాంగంపై నీటితీరువా రేట్లుపెంచి, భూమిశిస్తు సర్‌చార్జి విధించడానికై ఆంధ్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టనున్నందు గ్రామ తాలూకా మాగల్లు పంచాయితీబోర్డువారు తీవ్రనిరసన తెలియజేశారు ఆ బిల్లుల విషయమై చెంగల్రాయ కమిటీ సూచనలను అమలుజరపాలని, బస్సుస్టాండును వేలం వేయడంద్వారా అధికఆదాయాన్ని పొందాలని కోరుతూ తీర్మానించారు

మద్రాసు రాష్ట్రంలో స్కూలు ఫైనలులో డిటెన్షన్ పద్ధతిని రద్దుచేసే ఉద్దేశ్యంలేదని అర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు



8-3-56 నుండి
విజయవాడ
ఈశ్వరమహల్‌లో
రోజూ 3 ఆటలు
మరి మీరు చూశారా?
విక్రమ్ ప్రొడక్షన్సు
తెనాలి రామకృష్ణ
డైరెక్షన్ B S రంగా

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త — కట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, అకింగ్ పోరపేట విజయవాడ సంపాదకవర్గం — మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు) కంభంపాటి సత్యనారాయణ, కట్రగడ్డ రాజగోపాలరావు.